


# శివసూర్య


SHIVA SURYA TELUGU DAILY

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక



శివసూర్య

విలేకర్లు కావలెను

కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

ఎడిటర్ : బి. శివరాముడు

9494741301, 9346185399.



కర్నూలు సంపుటి : 03, సంచిక : 335చీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ / గురువారం - 13 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,


## చంద్రుడిపై శాశ్వత స్థావరం.. భారత్‌ను భాగస్వామిగా ఆహ్వానించిన నాసా

- మూన్ బేస్ కార్యక్రమంలో చేరాలని నాసా ఆహ్వానం
- చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద స్థావరం ఏర్పాటుకు ప్రణాళిక
- చంద్రయాన్-3 విజయంతో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు




చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలన్న అమెరికా ప్రణాళికలో భారత్ భాగస్వామి అయ్యే అవకాశం ఉంది. నాసా ప్రతిపాదించిన 'మూన్ బేస్' కార్యక్రమంలో చేరాలని ఇస్రోను అమెరికా ఆహ్వానించింది. బెంగళూరులో ఆగస్టు 5, 6 తేదీల్లో జరిగిన భారత్-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఈ ఆహ్వానం అందింది. మిగతా 2లో

## ఆంక్షలు విధించడం అమెరికాకు వ్యసనంగా మారింది

- అమెరికా ఆర్థికమంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్
- లక్ష్యాలను సాధించడంలో విఫలమైనప్పుడల్లా ఆంక్షల అస్త్రాలను ప్రయోగిస్తోందని మండిపాటు
- ఆంక్షల బెదిరింపులతో తమను లొంగదీసుకోలేరని వ్యాఖ్య



ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలపై, ముఖ్యంగా తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు విధించడం అమెరికాకు ఒక అలవాటుగా, చివరకు వ్యసనంగా మారిపోయిందని మిగతా 2లో

## ఆగస్టు 15 తర్వాత ఉద్యమ కార్యాచరణ తీవ్రం



- పార్టీనేతల మధ్య సయోధ్య.. సర్జరీ పూర్తయింది, లంచ్‌లు, డిన్నర్‌లు కూడా జరిగాయి
- సినిమా పిచ్చి ఉన్నవారు కొంతమంది జనసేనలోకి పోతున్నారు
- మీడియా చిట్‌చాట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

ఆగస్టు 15 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, తప్పులు, హామీల అమల్లో వెనుకడుగు, ఫీజు బకాయిలు తదితరాలపై ఉద్యమ కార్యాచరణ తీవ్రం చేయనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో

## పేద పిల్లల కలలకు చిరునామాగా..

# యంగ్ ఇండియా స్కూల్స్

- పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి
- అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్..
- హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.
- మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.
- ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు.
- 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.
- మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు.
- పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం MCRHRDలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు

### మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం MCRHRDలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని మిగతా 2లో

## తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.
- ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు.
- హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆగస్టు 12 నుంచి మిగతా 2లో

## 'రేవంత్ సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయి?

### రేవంత్ సోదరులకు షెల్ కంపెనీలు.. భారీగా లబ్ధి

- సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారని కేటీఆర్ ఆరోపణ
- టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ
- కేవలం లక్ష రూపాయల మూలధనంతో కంపెనీ ఏర్పాటు చేశారని వెల్లడి



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మంగళవారం మిగతా 2లో.

## లీడర్లకు లేని టియర్ గ్యాస్ కేవలం స్టూడెంట్స్‌పైనే ఎందుకు?



జార్ఖండ్‌లో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ఉపయోగించడాన్ని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తీవ్రంగా ఖండించారు. రాజకీయ పార్టీలు ఆందోళనలు చేసినప్పుడు టియర్ గ్యాస్, లాఠీచార్జ్ ఎందుకు చేయడం లేదని, కేవలం విద్యార్థులపై మాత్రమే ఇలాంటి చర్యలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

జార్ఖండ్‌లో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ఉపయోగించడాన్ని మిగతా 2లో

## ఈ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి

### కొడుకును కాపాడుకోవడం కోసం చరిత్ర హీనులవుతారా?

- డీఎస్సీ అక్రమాలపై విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ప్రజల ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పడం లేదు?
- సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆగ్రహం
- డీఎస్సీ పేపర్ లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి



'డీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి. ఈ స్కామ్‌కు బాధ్యత వహిస్తూ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి. మిగతా 2లో

## 'సీబీఐ విచారణ జరపాలి.. లోకేశ్ రాజీనామా చేయాలి"



- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు.
- మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని చెప్పారు.
- నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

నగరి: డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని మాజీ మంత్రి ఆర్కే రోజా డిమాండ్ చేశారు. మిగతా 2లో

## జాతీయ సగటును మించిన

# ఏపీ వృద్ధి రేటు

- సామాన్యుడిపై ధరల భారం వద్దు.. ఎల్ నినోను అధిగమించి 15 శాతం వృద్ధి సాధించాలి: సీఎం చంద్రబాబు
- ఏపీ ఆర్థిక వృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 2025-26 రెండో త్రైమాసికంలో 10.7శాతం వృద్ధిరేటు నమోదు
- ఎల్ నినో ప్రభావం, ధరల పెరుగుదలపై సీఎం ఆందోళన
- 15 శాతం వృద్ధిరేటు సాధించాలని అధికారులకు కొత్త లక్ష్యం
- సామాన్యుడిపై ధరల భారం పడకుండా కమిటీ ఏర్పాటుకు సూచన
- ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటూ సానుకూల వృద్ధిరేటుతో దూసుకెళ్తోంది.
- గడిచిన రెండేళ్లుగా జాతీయ సగటును మించి ప్రగతి సాధిస్తున్న ఏపీ, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. అయితే, ఈ సానుకూల వాతావరణంలోనూ ఎల్ నినో రూపంలో పొంచివున్న ముప్పును ముందుగానే పసిగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దానిని అధిగమించి రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు పథంలో నడిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### ఆర్థిక సమీక్షలో సీఎం కీలక ఆదేశాలు!




ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటూ సానుకూల వృద్ధిరేటుతో దూసుకెళ్తోంది. గడిచిన రెండేళ్లుగా జాతీయ సగటును మించి ప్రగతి సాధిస్తున్న ఏపీ, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. అయితే, ఈ సానుకూల వాతావరణంలోనూ ఎల్ నినో రూపంలో పొంచివున్న ముప్పును ముందుగానే పసిగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దానిని అధిగమించి మిగతా 2లో

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడింది



- జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు.
- వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. జీజీవీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు.

జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. మిగతా 2లో

## చంద్రుడిపై శాశ్వత స్థావరం..

## భారత్‌ను భాగస్వామిగా ఆహ్వానించిన నాసా

చంద్రుడి దక్షిణ ధ్రువం సమీపంలో మానవులు నివసించే తొలి శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయాలన్నది నాసా ప్రణాళిక. వ్యోమగాములు అక్కడ నివసించడంతో పాటు పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మానవ సహిత, మానవ రహిత మిషన్ల ద్వారా అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా ఏర్పాటు చేయనున్నారు.చంద్రుడి దక్షిణ ధ్రువానికే నాసా ప్రాధాన్యం ఇస్తోంది. అక్కడ శాశ్వతంగా నీడలో ఉండే కొన్ని ప్రాంతాల్లో మంచు రూపంలో నీరు ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ నీటిని తాగడానికి, ఆక్సిజన్, రాకెట్ ఇంధనంగా మార్చుకునే అవకాశం ఉంది. భవిష్యత్తులో అంగారకుడిపై మానవ యాత్రలకు చంద్రుడిని కీలక కేంద్రంగా ఉపయోగించుకోవాలన్నది నాసా లక్ష్యం.చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 ఆగస్టులో చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అక్కడ దిగాయి. ల్యాండింగ్ ప్రాంతానికి 'శివశక్తి పాయింట్'గా పేరు పెట్టారు. నాసా ఇప్పుడు అదే ప్రాంతంలో స్థావరం ఏర్పాటుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇస్రో అనుభవం కీలకంగా మారనుంది.మూన్ బేస్ సహకారం ఆర్టెమిస్ అకార్డ్స్ కింద భారత్-అమెరికా భాగస్వామ్యానికి కొనసాగింపుగా ఉండనుంది. శాంతియుత, పారదర్శక, సుస్థిర అంతరిక్ష అన్వేషణకు ఈ ఒప్పందం మార్గదర్శకంగా ఉంటుంది. 2023 జూన్ 21న భారత్ ఆర్టెమిస్ అకార్డ్స్‌పై సంతకం చేసింది.బెంగళూరు సమావేశంలో అంతరిక్ష పరిశోధనల నుంచి లభించే శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడంపైనా చర్చలు ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.భారత్, అమెరికా ఇప్పటికే నిసార్ ఉపగ్రహం ద్వారా భారీ అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నాయి. భవిష్యత్‌లో శాస్త్రీయ పరిశోధనలు, మానవ అంతరిక్ష ప్రయాణ సాంకేతికతపై కలిసి పనిచేయాలని తాజా సమావేశంలో నిర్ణయించారు.భారత్ గగన్‌యాన్ కార్యక్రమంతో మానవ అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతోంది. అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, భవిష్యత్తులో చంద్రుడిపై మానవ కార్యకలాపాల వంటి లక్ష్యాలను 'స్పేస్ విజన్ 2047'లో భారత్ నిర్దేశించుకుంది. ఈ నేపథ్యంలో నాసా ఆహ్వానం ఇస్రోకు కీలక అవకాశంగా మారనుంది.

## ఆంక్షలు విధించడం అమెరికాకు వ్యసనంగా మారింది

ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంక్షల ద్వారా ఇరాన్‌ను 'ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాం' అంటూ అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ చేసిన వ్యాఖ్యలపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఘాటుగా స్పందించారు. దౌత్య మార్గాల్లో అనుకున్న లక్ష్యాలను సాధించడంలో విఫలమైనప్పుడల్లా అమెరికా ఈ ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగిస్తోందని, అవి పనిచేయనప్పుడు మరింత తీవ్రతను పెంచుతూ తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.దశాబ్దాలుగా ఇరాన్ ప్రజలు అమెరికా విధించిన కఠినమైన ఆంక్షలను తట్టుకుని నిలబడ్డారని, కేవలం ఆంక్షల బెదిరింపులతో తమ దేశాన్ని లొంగదీసుకోవడం ఎవరికీ సాధ్యం కాదని బఘాయి స్పష్టం చేశారు. అమెరికా నాయకులు ఈ విపరీత ధోరణిని, చెడు అలవాటును ఇలాగే కొనసాగిస్తే, భవిష్యత్తులో దౌత్యపరమైన సంక్షోభాల నుంచి గౌరవప్రదంగా బయటపడే అవకాశాలను వారే స్వయంగా నాశనం చేసుకుంటారని హెచ్చరించారు.మరోవైపు, ఇరాన్ ప్రభుత్వం ఆంక్షలను అధిగమించడానికి డిజిటల్ ఆస్తులు, రహస్య బ్యాంకింగ్ నెట్‌వర్క్‌లపై ఆధారపడుతోందని అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ ఆరోపించారు. ఇరాన్ కొనసాగిస్తున్న అక్రమ ఆర్థిక వ్యవస్థలను గుర్తించి త్వరలోనే పూర్తిగా ధ్వంసం చేస్తామని వెల్లడించారు.ఇంకోవైపు, అమెరికాతో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ ఇరాన్ సైనిక నాయకత్వంలో కీలక నియామకాలు జరిగాయి. దేశ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ తొలిసారిగా మిలిటరీ విభాగంలో ప్రధాన మార్పులు చేశారు. సాయుధ దళాల చీఫ్‌గా మేజర్ జనరల్ అలీ అబ్దొల్లాహీని, డిప్యూటీ చీఫ్‌గా కియుమర్స్ హైదరీని నియమించారు. అలాగే శక్తివంతమైన ఇస్లామిక్ రివాల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్‌గా మేజర్ జనరల్ అహ్మద్ వాహిదీని, ఆయన డిప్యూటీగా మొస్తఫా ఇజాదీని బాధ్యతల్లోకి తీసుకువచ్చారు. మొజ్తబా ఖమేనీ నాయకత్వంలో జరిగిన ఈ అత్యున్నత స్థాయి నియామకాలు ప్రాంతీయ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## ఆగస్టు 15 తర్వాత ఉద్యమ కార్యాచరణ తీవ్రం

ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలు, విధానాలపై త్వరలోనే పాదయాత్ర, బస్సుయాత్ర ఇతర రూపాల్లో చేపట్టబోయే పోరుబాటపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈనెల 15 తర్వాత 'క్యూర్'పై నిపుణులు, వివిధ వర్గాల ప్రజల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరిపేందుకు వర్క్‌షాప్ నిర్వహిస్తామని చెప్పారు. క్యూర్‌లో పన్నుల విధానం, కార్పొరేటర్ల పాత్ర, పట్టణ ప్రణాళిక, నీరు--మురుగునీటి వ్యవస్థలను వేరు చేయడం వల్ల ఎదురయ్యే సమస్యలు, పన్నుల భారం వంటి ముఖ్యమైన విషయాలపై స్పష్టత కోరవడిందన్నారు.బీజేపీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో రాంచందర్‌రావు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన 'హిట్లుర్, హిల్ట్, హైడ్రా'(త్రీహెచ్)తో రాష్ట్రంలో అభివృద్ధి స్తంభించిపోయిందన్నారు. హైడ్రా సెలక్టివ్‌గా అక్రమ కట్టడాలను ధ్వంసం చేస్తోందని, ఎంఐఎంకు సంబంధించిన వాటి విషయంలో చర్యలేవీ తీసుకోవడం లేదని ఆరోపించారు. 'రేవంత్ వరుణయాగం చేస్తే.. మేము వారు కొట్టుకుపోవాలని వాయుయాగం చేస్తాం'అని నవ్వుతూ ఓ ప్రశ్నకు బదులిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలు, పాలనా వైఫల్యాలతోనే అధికారులు కోర్టుల వద్ద పదే పదే మొట్టికాయలు తినాల్సి వస్తోందన్నారు. పరిపాలనా వ్యవస్థ దెబ్బతిన్నప్పుడే న్యాయవ్యవస్థ అడుగుపెడుతుందనే నానుడిని నిజం చేస్తూ ప్రస్తుత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ఈ నెల 14న హైదరాబాద్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి వివేకానంద విగ్రహం వరకు తిరంగా యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ నేతల సయోధ్య పూర్తయిందా అన్న ఓ విలేకరి ప్రశ్నకు 'అది అయ్యింది.సర్జరీ తర్వాత పోస్ట్ ఆపరేషన్ కేర్ పూర్తయి లంచ్‌లు, డిన్నర్లు కూడా అయ్యాయి'అని నవ్వుతూ రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. బీజేపీ నుంచి కొందరు జనసేనలో చేరుతున్నారు కదా అని ఓ విలేకరి ప్రశ్నించగా 'సినిమా పిచ్చి ఉన్నవారు కొంతమంది జనసేనలో పోతున్నారు. వెళ్లిన వారిని అడిగితే నేను పవన్ ఫ్యాన్ అని అంటున్నారు. గతంలో ఎందుకు వెళ్లలేదు అని అడిగితే అప్పుడు జనసేన తెలంగాణలో లేదు కాబట్టి వెళ్లలేదు అని అన్నారు. వెళ్లే వారిని అడ్డుకోలేం కదా'అని రాంచందర్‌రావు బదులిచ్చారు.

## తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రేపు ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు తెలిపారు.హెచ్ఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హెచ్ఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచ్ఐవీ పాజిటివ్' నినాదంతో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. రేపు ఈ ర్యాలీలో మంత్రులు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించనున్నారు. కాలేజీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ర్యాలీలో పాల్గొననున్నారు.

## 'సీబీఐ విచారణ జరపాలి.. లోకేశ్ రాజీనామా చేయాలి"

మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని చెప్పారు. నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.మెగా డీఎస్సీలో అక్రమాలకు బాధ్యతవహిస్తూ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలంటూ నగిరి నియోజక వర్గంలో ఆర్కే రోజా ఆధ్వర్యంలో నిరసన రాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పుత్తూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రోజా మాట్లాడారు."ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మొదటి ఉద్యోగ నోటిఫికేషన్ ఇది. ఆ తర్వాత జరిగిన అవకతవకతల గురించి చూశాం. క్వశ్చన్ పేపర్ తయారు చేసే నవీన్ అనే వ్యక్తికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. సో అక్కడే మీకు పేపర్ లీకేజ్ అయింది అనేది అందరికీ అర్థమయింది. పేపర్ లీకేజ్ కాకపోతే ఫస్ట్ ర్యాంక్ వచ్చిన నవీన్ కి ఎందుకు ఉద్యోగం ఇవ్వలేదు? రెండో ర్యాంక్ నుంచి ఎందుకు ఇచ్చారు అనేది వాళ్లు చెప్పాలి. రెండోది స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇవ్వడం. ఎప్పుడు కూడా స్పోర్ట్స్ కోటాలో ఎగ్జామ్ పెట్టి, ఆ ఎగ్జామ్ ద్వారా సర్టిఫికేట్లు వెరిఫై చేసే ఉద్యోగాలు ఇస్తారు. కానీ వీళ్లు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాక దొంగ జీవోలు తీసుకొచ్చారు. పోస్ట్ లను అమ్ముకునేందుకు దాని ద్వారా డబ్బులు దోచుకోవడానికి ఈ జీవోలని వాడారు" అని వ్యాఖ్యానించారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడింది

జీజీవీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు.జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు.క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షుడు అన్నారు. వైసీపీ చేస్తున్న నిరసనలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు.

# పేద పిల్లల కలలకు చిరునామాగా.. యంగ్ ఇండియా స్కూల్స్

దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు.

సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్..

'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు హైదరాబాద్ మెట్రోరైల్ రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ పై సీఎం ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాతబస్తీ మెట్రో పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ పొడవునా రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్‌లో మెట్రో పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని తెలిపారు. మెట్రో విస్తరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

అదనపు బోగీలపై..

హైదరాబాద్ మెట్రోకు రోజురోజుకు రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణీకుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్?కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మెట్రో రైల్ కోచెస్?ను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మెట్రో ఫేజ్-2 లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి అవసరమైన సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.డిసెంబర్?లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార రంగంలో వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్?లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా తెలంగాణ లో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది నిర్వహించిన సమ్మిట్‌లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పురోగతికి సంబంధించి పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, ప్రభుత్వ సలహాదారులు రామకృష్ణారావు, ఎన్వీఎస్ రెడ్డి, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సగటును మించిన ఏపీ వృద్ధి రేటు

రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు పథంలో నడిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రణాళికా విభాగం అధికారులు సమర్పించిన జూలై నెల ఆర్థిక నివేదికపై ఆయన సమీక్ష నిర్వహించారు.

అన్ని రంగాల్లోనూ అద్భుత ప్రగతి

ప్రణాళికా విభాగం నివేదిక ప్రకారం, రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధి రేటు 2023-24లో 6.5 శాతం ఉండగా, 2025-26 నాటికి 9.9 శాతానికి పెరిగింది. ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో గణనీయమైన వృద్ధి నమోదైంది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవా రంగం 9.9 శాతం చొప్పున వృద్ధి సాధించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలిచాయి. పశుసంవర్ధక శాఖలో మాంసం, గుడ్ల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఐటీ, రవాణా, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకున్నాయి. టెక్నాలజీ వినియోగంతో జీఎస్టీ వసూళ్లు 21 శాతం పెరిగి రూ.13,282 కోట్లకు చేరగా, రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ.2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టులు, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ పెట్టుబడులు గ్రౌండింగ్‌లో మంచి వృద్ధిని కనబరిచాయి.

ఎల్ నినో సవాల్.. సీఎం దిశానిర్దేశం

ఈ ఆర్థిక ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, ఎల్ నినో ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో లోటు వర్షపాతం ఉంది. కృష్ణా నదిలో ప్రవాహాలు లేక శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు నిండలేదు. గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించి ఆదుకున్నాం. భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయి. ఈ పరిస్థితుల్లో జీఎస్‌డీపీ పడిపోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి" అని ఆయన సూచించారు.ప్రజలపై ఎలాంటి ధరల భారం పడకుండా చూసేందుకు తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. "సామాన్యుడిపై భారం పడకూడదు. నీటి లభ్యత, ఉత్పత్తులకు విలువ జోడింపు వంటి అంశాలపై తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలి. వాణిజ్య పన్నుల శాఖ మాదిరిగా అన్ని శాఖల్లో టెక్నాలజీని వాడి లక్ష్యాలు సాధించాలి" అని స్పష్టం చేశారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా నివేదికలు సిద్ధం చేస్తే లక్ష్య సాధన సులభమవుతుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపై ప్రభావం పడకుండా చూడాలని, మొత్తంగా రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు దిశగా నడిపించేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ప్రణాళికా విభాగం ఈడీ వీఆర్ అలపర్తి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పురోగతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆసక్తికర గణాంకాలు వెల్లడయ్యాయి. రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు గత రెండేళ్లుగా జాతీయ సగటు కంటే మెరుగైన స్థానంలో కొనసాగుతున్నట్లు సీఎమ్‌కు సమర్పించిన నెలవారీ ఆర్థిక నివేదికలు స్పష్టం చేశాయి.ఆర్థిక సంవత్సరం 2023-24లో 6.5 శాతంగా ఉన్న జీఎస్‌డీపీ వృద్ధి రేటు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి నాటికి గణనీయంగా పుంజుకొని 9.9 శాతానికి చేరుకుందని అధికారులు వివరించారు. రాష్ట్రంలో వివిధ రంగాల పురోగతి మరియు కచ్చితమైన ప్రణాళికల అమలు వల్లనే ఈ స్థాయిలో ఆర్థిక వ్యవస్థ వేగం పుంజుకుందని సమీక్షలో తేలింది.పన్ను వసూళ్లలో కూడా రాష్ట్రం రికార్డు స్థాయి వృద్ధిని నమోదు చేసింది. నివేదిక ప్రకారం జీఎస్టీ (+ఙ) ఆదాయం ఏకంగా 21 శాతం వృద్ధితో రూ. 13,282 కోట్లకు చేరుకుంది. వ్యాపార అనుకూల వాతావరణం, సమర్థవంతమైన పన్నుల నిఘా మరియు డిజిటల్ విధానాల అమలు ఈ పెరిగిన ఆదాయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. రాష్ట్రంలో ఉత్పత్తి, సేవలు మరియు వినియోగ రంగాల విస్తరణ జీఎస్టీ ఆదాయంలో స్పష్టంగా కనిపిస్తోందని అధికారులు వివరించారు.అయితే, భవిష్యత్తులో రాబోయే ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల స్థూల ఉత్పత్తులు పడిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ, పరిశ్రమల రంగాలపై ఒత్తిడి పడకుండా వివిధ ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యూహాలను అమలు చేస్తూ జాతీయ వృద్ధి రేటును మించి రాష్ట్ర ఆర్థిక ప్రగతిని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎమ్ చంద్రబాబు స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు.

# 'రేవంత్ సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయి?

ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడి గా వ్యవహరిస్తోంది. సీఎం సోదరులు ఏ హోదాతో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు" అంటూ దుయ్యబట్టారు. "సీఎం సోదరుల వ్యవహారశైలిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం. రాష్ట్రంలో సీఎం రేవంత్ సోదరులకు ప్రత్యేక రూల్స్ ఎందుకు?. సీఎం రేవంత్‌రెడ్డి దోపిడీని ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. చదువు రాని రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లుతో కంపెనీలు పెట్టారు. ఆ కంపెనీలో ఒక్క ఎంప్లాయ్ లేరు.. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు కేటాయింపు. 200 కోట్ల విలువ చేసే స్థలాన్ని 7 వేల కోట్లకి కేటాయించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆ కంపెనీకి కొండల్ రెడ్డికి సంబంధం లేదని ఎలా చెబుతారు?మీ శాఖలో ఏం జరుగుతుందో శ్రీధర్ బాబుకి తెలియదా? లేక సీఎం ఒత్తిడికి తలొగ్గరా? కొండల్ రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్ళారు. ఈ భూ కేటాయింపులను వదలం. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయట పెడతాం. 74 లక్షల ఓట్లు తొలగించబోతున్నారనేది ఆందోళనకరం. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాంఅర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తాం. తెలంగాణకి అన్యాయం చేసే జీఆర్ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా? లేదా స్పష్టం చేయాలి. జలసౌధాలో జరిగే జీఆర్ఎంబీ ఎజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తాం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదు" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొన్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్యంగా, అనుముల కొండల్ రెడ్డి తన లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించుకుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు.ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఒకరోజు ముందే ఇవే తరహా ఆరోపణలు చేసిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొండల్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టెసరాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మహేశ్వరం మండలం రావిర్యాలలో సుమారు ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకు కేటాయించారని, దాని అసలు మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని క్రిశాంక్ పేర్కొన్నారు. ఆ కంపెనీకి కేవలం రూ.లక్ష మూలధనం ఉందని, పటాన్‌చెరులోని ఒక చిన్న నివాసం నుంచి కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. కాగా, క్రిశాంక్ చేసిన ఆరోపణలను మంత్రి డి.శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.

# కొడుకును కాపాడుకోవడం కోసం చరిత్ర హీనులవుతారా?

ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.9 వేల కోట్ల బకాయి.. వసతి దీవెన బకాయి వెంటనే చెల్లించాలి. ఇంటింటికీ బాండ్లు ఇచ్చి, మేనిఫెస్టోలో చెప్పినట్టుగా నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి బకాయిలతో కలిపి చెల్లించాలి. ఇంత స్పష్టంగా విద్యార్థులు, యువత, ప్రజలు చంద్రబాబును డిమాండ్ చేస్తుంటే, వాటిని డైవర్ట్ చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేయడం ఎంత వరకు సమంజసం?' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం చంద్రబాబును నిలదీశారు. ప్రజలు అడుగుతున్న డిమాండ్‌లను అంగీకరిస్తారా? లేక కొడుకును కాపాడుకోవడం కోసం చరిత్ర హీనులుగా మిగిలిపోతారా? అని ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీల్లో లక్షలాదిగా విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, ప్రజలు పాల్గొన్నారని పేర్కొన్నారు. తప్పు చేసిన ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తూ, స్ఫూర్తిదాయకంగా నిలిచారని అభినందించారు. విద్యార్థులు, యువకుల కోసం, వారి భవిష్యత్తు కోసం గత రెండు నెలలుగా అన్ని వర్గాల మద్దతుతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు చేసిన పోరాటాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు.

10 కార్యక్రమాలకు విశేష మద్దతు

'చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ఉల్లంఘనకు పూనుకున్నారు. పోలీసు బలంతో అణచి వేయాలని చూశారు. నిర్బంధాలు, బెదిరింపులు, నోటీసులను ఖాతరు చేయకుండా, నియంతృత్వానికి ఎదురొడ్డి.. ప్రజలతో కలిసి, లక్షలాది సంఖ్యలో బయటకు వచ్చి గట్టిగా పోరాటం చేశారు. నిర్బంధాలన్నింటినీ ఎదుర్కొంటూ, ప్రతి అడ్డంకినీ అధిగమిస్తూ శాంతియుతంగా ఈ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. గడిచిన 74 రోజుల్లో రాష్ట్ర గవర్నర్‌ను కలవడం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నిర్వహించిన 10 కార్యక్రమాలు.. అశేష ప్రజానీకం మద్దతుతో అత్యంత విజయవంతం అయ్యాయి' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెల నుంచి ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

మే 29 -- రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి విభాగం నిరసనలు

జూన్ 1 -- జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసనలు, వినతి పత్రాలు

జూన్ 8, 9 -- నియోజకవర్గ స్థాయి టౌన్ హాల్ సమావేశాలు

జూన్ 12 -- 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరసన ర్యాలీలు

జూన్ 18 -- రాష్ట్ర గవర్నర్‌ను కలిసి డీఎస్సీపై విచారణ కోరుతూ వినతిపత్రం

జులై 28 -- రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజనుల నిరసన ర్యాలీలు

జులై 31 -- జిల్లా కలెక్టర్లు జేసీలకు వినతులు

ఆగస్టు 3, 4 -- రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్, టౌన్‌హాల్ సమావేశాలు

ఆగస్టు 6, 8 -- నియోజకవర్గాల స్థాయిలో రిలే నిరాహార దీక్షలు

ఆగస్టు 10 -- రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు

ఇంత మంది అడుగుతున్నా నోరు విప్పరా?

ఇన్ని కార్యక్రమాల ద్వారా లక్షల మంది ప్రశ్నించినా చంద్రబాబు నోరు మెదపడం లేదని, లోకేశ్ సమాధానం చెప్పడం లేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'డీఎస్సీ పేపర్ లీకేజీ, అక్రమాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ (విద్యా దీవెన), వసతి దీవెన కింద దాదాపుగా రూ.9 వేల కోట్ల బకాయిల చెల్లింపు, ఎన్నికల సమయంలో బాండ్లు ఇచ్చి, మేనిఫెస్టోలో పెట్టి, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేరిట హామీలు, నెలా నెలా రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి.. ఇవేవీ లేవు. నిరుద్యోగ భృతి కింద ఏడాదికి రూ.36 వేల చొప్పున మూడేళ్లకు రూ.1.08 లక్షలు ప్రతి నిరుద్యోగికీ బాకీ పడ్డారు. ఈ బాకీ సహా ఏ డిమాండ్‌పైనా ఇప్పటి వరకు చంద్రబాబు నోరు తెరవలేదు. చంద్రబాబు కుమారుడు లోకేశ్ కూడా ప్రజలు వేస్తున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం లేదు.

# లీడర్లకు లేని టియర్ గ్యాస్ కేవలం స్టూడెంట్స్‌పైనే ఎందుకు?

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రంగా ఖండిం చారు.రాజకీయ పార్టీలు ఆందోళనలు చేసినప్పుడు టియర్ గ్యాస్, లాఠీచార్జ్ ఎందుకు చేయడం లేదని, కేవలం విద్యార్థులపై మాత్రమే ఇలాంటి చర్యలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. మంగళ వారం మహారాష్ట్రలో మీడియాతో మాట్లాడిన దీప్కే.. జార్ఖండ్‌లో విద్యార్థుల ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న దేవేంద్ర మహతోతో తాను మాట్లాడినట్లు చెప్పారు. తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ పోలీసులు ఆయనపై లాఠీచార్జ్ చేశారని మహతో తనతో చెప్పినట్లు అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వాలు విద్యార్థులపై ఇలాంటి దమనకాండకు పాల్పడటం ద్వారా ఏం సాధిస్తున్నాయో ఆలోచించాలని ఆయన సూచించారు. విద్యార్థులపై ఇలాంటి క్రూరత్వం జరగకూడదని హెచ్చరించారు. దేవేంద్ర మహతోకు తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చామని, జార్ఖండ్‌లో తమ బృందం విద్యార్థులతో కలిసి పనిచేస్తోందని అభిజీత్ దీప్కే తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే కీలక పిలుపునిచ్చారు. ఆగస్టు 15 నుండి గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దేశవ్యాప్తంగా సీజేపీ తరపున మరో ఉద్యమం చేస్తున్నట్టు పిలుపునిచ్చారు. గ్రామీణ విద్యార్థులకు పట్టణాలతో సమానంగా మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని దీప్కే వెల్లడించారు. పౌరులు, తల్లిదండ్రులు, సర్పంచులు కలిసి ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచాలని పిలుపునిచ్చారు.మహారాష్ట్రలోని హింగోలిలో తన స్వగ్రామం నుంచే ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌ను కలిసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్, సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం వంటి కనీస వసతులను తనిఖీ చేయాలని తల్లిదండ్రులకు దీప్కే సూచించారు. పాఠశాలల్లో వసతుల కొరత ఉంటే ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ ఆడిట్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఆడిట్ ఫారమ్‌లో వివరాలు, వీడియోలను **contact@cockroachjantaparty.org**కు పంపవచ్చని తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా -

## ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలి: తహశీల్దార్ రమాదేవి



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 12: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ రమాదేవి అధ్యక్షతన రెవెన్యూ అధికారులు, సిబ్బంది జాతీయ పతాకాలను చేతబట్టి ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళపై జాతీయ పతాకాలను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ వ్యవస్థ అంటే కేవలం ఫైళ్లు, పట్టాదారు పాసుపుస్తకాలు, సర్టిఫికెట్లు మాత్రమే కాదని, ఇది ప్రజల జీవితాలతో నేరుగా లింక్ అయిన విభాగం అన్నారు. ఒక పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం అంటే ఒక కుటుంబానికి భరోసా ఇవ్వడమేనని, ఒక సమస్యను పరిష్కరించడం అంటే ఒక గ్రామానికి శాంతిని తీసుకురావడమేనని తెలిపారు. మనం చేసే ప్రతి సంతకం వెనుక ఒక రైతు కుటుంబం, ఒక విద్యార్థి భవిష్యత్తు దాగి ఉంటుందని గుర్తుచేశారు. "ఓడిపోవడం కాదు, ఆపేయడం తప్పు. ప్రజలకు మనం ఇచ్చే గౌరవం, సమయం వారికి ఎంతో ప్రశాంతతను ఇస్తుంది" అని సిబ్బందికి సూచించారు. ఆగస్టు 13, 14 తేదీలలో ప్రజలతో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తామని, ప్రతి ఇంటా, ప్రతి మనసులో త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని ఆకాంక్షించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర, సీనియర్ అసిస్టెంట్ జయరామిరెడ్డి, వీఆర్వోలు భీమన్న గౌడ్, నాగేష్, ఆనంద్, ప్రభాకర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమఠంలో ఉద్ధవ గీతపై ప్రవచనం



మంత్రాలయం, శివ సూర్య,ఆగస్టు 12:మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో చాతుర్మాస జ్ఞాన యజ్ఞం కార్యక్రమంలో భాగంగా బెంగళూరుకు చెందిన పండితుడు వెంకట నరసింహ ఆచార్య రాజా పురోహిత్ ఉద్ధవ గీత అంశంపై భక్తులకు ప్రవచనం చేశారు.శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆదేశాల మేరకు ఈ ప్రవచనాలు జరుగుతున్నాయి.టిటిడి దాస సాహిత్య ప్రాజెక్ట్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు మఠం అధికారులు తెలిపారు. తెలిపారు.చాతుర్మాస దీక్ష ముగిసే వరకు కొనసాగుతాయన్నరు.

## 108లోనే ప్రసవం -

## సిబ్బంది సహాయంతో తల్లి బిడ్డ సురక్షితం



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 12: మంత్రాలయం మండలం సుంకేశ్వరి గ్రామానికి చెందిన మాదిగ హర్షితకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. సుంకేశ్వరి నుండి ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే హర్షిత మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సమయంలో 108 అంబులెన్స్ పైలెట్ నర్సప్ప, సిబ్బంది నరసన్నలు అప్రమత్తంగా వ్యవహరించి తల్లి, బిడ్డకు అవసరమైన ప్రథమ చికిత్స అందించారు. వారి సమయస్ఫూర్తితో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. అంబులెన్స్ సిబ్బంది తక్షణ స్పందనతో ప్రాణాలు కాపాడారని హర్షిత కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా 108 సిబ్బంది సేవలను అభినందించారు.'

## విద్యార్థి సమస్యలపై ఉద్యమాలు తప్పవు" -

## ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు చాంద్ బాషా



మంత్రాలయం,శివ సూర్య, ఆగస్టు 12:అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ అధ్యక్షత వహించగా, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు చాంద్ బాషా ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చాంద్ బాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్, సిపిఐ మంత్రాలయం టౌన్ సెక్రెటరీ ఎం రాజు మాట్లాడుతూ "1936 ఆగస్టు 12న యూపీ లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది. బ్రిటిష్ పాలకులను తరిమికొట్టేందుకు విద్యార్థులను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. ఆనాటి నుండి నేటి వరకు విద్య, వైద్యం, ఉపాధి, సమానత్వం కోసం ఏఐఎస్ఎఫ్ అనేక పోరాటాలు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కరిస్తాం. విద్యార్థి సమస్యలు గల్లి నుండి ఢిల్లీ వరకు పరిష్కారం అయ్యేంత వరకు ఏఐఎస్ఎఫ్ ముందుంటుంది" అని పేర్కొన్నారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యకు బడ్జెట్‌లో 50% కేటాయించాలి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి, నిరుద్యోగ విద్యార్థులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలి, విద్యను కార్పొరేట్, ప్రైవేటీకరణ నుండి కాపాడాలి, క్యాంపస్‌లలో ప్రజాస్వామ్య హక్కులు కాపాడాలి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి, నీట్ పరీక్షల నిర్వహణను రాష్ట్రాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, అర్జున్, మాజీ నాయకులు లక్ష్మన్న, మునిస్వామి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం -

## టీడీపీ నేత తిక్కరెడ్డి ప్రత్యేక పూజలు



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 12:టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కరెడ్డి బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ మఠం చేరుకుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. శ్రీ మఠం అధికారులు తిక్కరెడ్డికి స్వాగతం పలకగా, పూజారులు ఫలమంత్రాక్షితలు అందించి ఆశీర్వదించారు. మఠం అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ పూర్వ ఆశ్రమ తండ్రి అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకుని తిక్కరెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పన్నాగ వెంకటేశప్ప, ఎస్సై మల్లికార్జున, అమర్నాథ్ రెడ్డి, ఎల్లారెడ్డి, విజయరామరెడ్డి, సుంకప్ప, వట్టేప్ప, గారి నరసింహులు, రామకృష్ణ, రఘు, సుజ్ఞానం, దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో టీడీపీ

## జెండా ఎగరేస్తాం: టిడిపి పట్టణ అధ్యక్షుడు వరదరాజు

### మంత్రాలయంలో టీడీపీ మండల స్థాయి సమావేశం



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 12: మంత్రాలయం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు అతిథి గృహంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం పట్టణ అధ్యక్షుడు



వరదరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పవన్, రాఘవేంద్ర మంత్రాలయం ఎంపీటీసీ మేకల వెంకటేశు, చాబిడి వెంకటేష్ ,సెక్రెటరీ నరసింహ,కార్యదర్శి అశోక్ రెడ్డి, చిన్న, బీమా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదరాజు మాట్లాడుతూ "చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు అమలు అవుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకోవాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో టిడిపి జెండా ఎగరేస్తామని అన్నారు.గ్రామాల్లో ఉన్న సమస్యలను మా దృష్టికి తెస్తే టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం" అని అన్నారు. మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ "వర్గ విభేదాలు పక్కన పెట్టి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. రాబోయే సర్పంచ్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి మండలంలో అన్ని స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవాలి. ప్రతి గ్రామంలో టీడీపీ జెండా ఎగిరేలా చూడాలి. మనం అత్యధిక స్థానాలు గెలిచి రాఘవేంద్ర రెడ్డికి కానుకగా ఇవ్వాలి. అప్పుడే చంద్రబాబు నాయుడు దగ్గర మన నియోజకవర్గానికి మంచి పేరు వస్తుంది, అభివృద్ధికి దోహదపడుతుంది" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండలంలోని కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## 15 మంది నిరుపేద

## కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 12: మెళియాపుట్టి మండల కేంద్రంలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదర్శంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎరుసు శ్రీనివాసరెడ్డి బుధవారం 15 మంది నిరుపేద కుటుంబాలకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా మండల కేంద్రంలో ఎరుసు అప్పారావు ఎరుసు అమ్మాయమ్మ ట్రస్ట్ ద్వారా 15 మంది నిరుపేద కుటుంబాలకి నెల రోజులకు సరిపోయిన నిత్యవసర సరుకులు 5 కిలోల బియ్యం, కూరగాయలు, ఉల్లిపాయలు, బంగాళదుంపలు ఒక ప్యాకేజ్ ని టిడిపి పార్టీ నాయకులు మాడుగుల రమణయ్య, ఎల్ ఎన్ టి కంపెనీ మేనేజర్ మారం రాజేశ్వరరావు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎరుసు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల 12 తారీఖున ఇదే విధంగా కుటుంబాలకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఇంకా గ్రామంలో ఎవరన్నా నిరుపేద కుటుంబాలు ఉంటే వాళ్ళు కూడా ప్రతి నెల ఇస్తామని చెప్పారు. గ్రామ ప్రజలు సహకరిస్తే ఎరుసు అప్పారారు ఏసురు అమ్మాయమ్మ ట్రస్ట్ ద్వారా మరికొన్ని కార్యక్రమం కూడా చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఎక్స్ ఎంపీటీసీ సభ్యులు దుక్క గాంధీ రెడ్డి, ఎరుసు పూర్ణిమ, వార్డ్ నెంబర్ బుచ్చిరాజు,, దుంప రాజు, ఏరుసు కృష్ణారావు , బోర ఏకాంబరం, మాడుగుల కృష్ణ, దల్లి అప్పారావు, రమణమూర్తి పాల్గొన్నారు.

## 'నేతన్న భరోసా' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

--- చేనేతలకు అండగా కూటమి ప్రభుత్వం

--- నేతన్నల సంక్షేమమే మా ధ్యేయం

---కాగువాడలో చేనేత కార్మికులతో కలసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 12: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం కాగువాడ గ్రామంలో 'నేతన్న భరోసా' కార్యక్రమంలో పాల్గొన్నారు. చేనేత కార్మికులు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నేతన్న భరోసా కార్యక్రమం నిర్వహించారు. చేనేత రంగానికి, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుకు మద్దతుగా, స్థానిక చేనేత కార్మికులతో కలిసి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఘనంగా పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేనేత కార్మికుల ఆర్థిక పురోగతికి, వారి జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నేతన్నలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీ నాయకులు, మండల నాయకులు , కార్యకర్తలు ,పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి వేడుకలు



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 12: పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో పద్మశ్రీ డా. ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు పాల్గొని డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ..., గ్రంథాలయ ఉద్యమానికి డా. ఎస్.ఆర్. రంగనాథన్ అందించిన సేవలు చిరస్మరణీయమని, పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడం ద్వారా సమాజంలో విజ్ఞానాన్ని విస్తరించేందుకు ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మెరిసిన మోడల్ స్కూల్ విద్యార్థిని



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 12: పాతపట్నం మండలం స్థానిక పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని బల్లెడ లక్ష్మీ సహస్ర, యగోడ చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు వారు నిర్వహించిన ఆన్లైన్ వక్తృత్వ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. "మై స్కూల్ మై టౌన్ మై ఇండియా వేర్ ఐ సి ఏ ఐ కాంట్రిబ్యూటింగ్ పాజిటివ్లీ" అనే అంశంపై నిర్వహించిన ఆన్లైన్ వక్తృత్వ పోటీలలో విద్యార్థినికి పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని ఏ శోభారాణి గైడ్ టీచరుగా వ్యవహరించారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ రత్న కుమారి, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రావు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినికి, గైడ్ టీచర్ కి ప్రశంసించారు. ఇలాంటి విజయాలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని పాఠశాలకు గౌరవాన్ని తీసుకొస్తాయని ప్రిన్సిపాల్ రత్నకుమారి తెలియజేశారు.

## బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 12: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు హైదరాబాద్ ఏవీబీ పురం శ్రీకాకుళం బస్తీలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన స్నేహితుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఎంజీఆర్ బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. స్నేహితులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ఎంజీఆర్ కి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన హైదరాబాద్ స్నేహితులు బామిడి రాజు (ఎం.పీ.హెచ్. డెవలపర్స్), పద్ద లోకేశ్వరరావు (ఎస్.ఆర్.ఎల్.టి. ఇన్‌ఫ్రా), శ్రీరామ్ రమణారావు (శ్రీ సాయిరాం కన్స్ట్రక్షన్స్), రెంటికోట మాధవరావు (రాఘవ డెవలపర్స్), గుంపు భాస్కరరావు (శ్రీరామ డెవలపర్స్) తదితరులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.బోనాల పండుగ సందర్భంగా శ్రీకాకుళం బస్తీలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం, భక్తుల సందడి ఆకట్టుకుంది. సొంత ప్రాంతానికి దూరంగా హైదరాబాద్‌లో నివసిస్తున్నప్పటికీ తమ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు.

## డోర్ టు డోర్ కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం

-- అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 12: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం కాగువాడ గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం -- సంక్షేమ విజయాలు, ప్రజా పాలన -- ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి నాయుకులు పాల్గొన్నారు.



## పిల్లలకు ఆటపాటలతో

## విద్యాబోధన చేయాలి" - సిడిపిఓ రేవతి జోష్ణ



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 12: మంత్రాలయం మండలంలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న "జ్ఞాన జ్యోతి" కార్యక్రమం రెండవ రోజు ఉత్సాహంగా జరిగింది. మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ప్రీ స్కూల్ విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా ఎలా బోధించాలి, రైమ్స్ ఎలా ఇవ్వాలి అనే అంశాలపై కె ఆర్ పి ఎస్ శిరీష శిక్షణ ఇచ్చారు. పిల్లలకు రైమ్స్ చెప్పేటప్పుడు నృత్యాలు చేస్తూ, పాటలతో కూడిన బోధన ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రేవతి జోష్ణ మాట్లాడుతూ "పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన అందించాలి. అప్పుడే ప్రీ స్కూల్ విద్యార్థులు ఆసక్తిగా నేర్చుకుంటారు" అని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు వీర గోవిందమ్మ, సుమిత్రమ్మ, ఎస్ జి టి ఉపాధ్యాయులు విజయ్, బాదేసాబ్, రాజు పాల్గొన్నారు.

## అమావాస్య పురస్కరించుకొని

## గుంటి రంగనాథ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వైభవం



గద్వాల,శివసూర్య ఆగస్టు 12 :జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ 6వ వార్డులోని గుంటి రంగనాథ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. గుంటి రంగనాథ స్వామి, శివరూప ఆంజనేయ స్వామి, సీతారామాంజనేయ స్వామివార్లకు ఆలయ కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మంగళ స్నాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమాన్ని జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు, మంగళ స్నానాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో నిండిపోయింది. భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ దేవాలయాలు ధర్మానికి, సంస్కృతికి నిలయాలని, ప్రతి ఒక్కరూ నిత్యం భగవన్నామస్మరణతో ఆధ్యాత్మిక జీవనాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విష్ణు, రమేష్, సరస్వతి, శంకర్, పెద్ద ఈశ్వరయ్యతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఒక్క కాల్‌తో.. పూరిగుడారం నుంచి సొంతింటి వైపు!

### ఎమ్మెల్యే చొరవతో నెరవేరిన సొంతింటి కల.. అధికారుల సర్వే పూర్తి!

### లిస్ట్‌లో ఉన్నా కాని పని.. ఎమ్మెల్యే ఒక్క కాల్‌తో చకాచకా!



అశ్వారావుపేట, (ఆగస్ట్ 12): గ్రామంలో ఇండ్ల మంజూరు కోసం చేపట్టిన ప్రతీసారి జాబితాలో (లిస్ట్‌లో) పేరు వచ్చేది. కానీ ఆఖరికి ఆన్‌లైన్ కాకపోవడంతో ఇల్లు అందేది కాదు. దీంతో సొంతిల్లు లేక పూరి గుడారంలోనే కాలం వెళ్లదీస్తున్న అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామానికి చెందిన మామిడి వెంకట మహాలక్ష్మి (తండ్రి: గడ్డం పుల్లారావు) నిత్యం ఆవేదన చెందేది. ఈ నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన 'డయల్ యువర్ మీరూ' కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు ఆమె నేరుగా ఫోన్ చేసి తన పరిస్థితిని వివరించింది. బాధితురాలి దీనస్థితిని విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, గృహ నిర్మాణ శాఖ (హౌసింగ్) ఏఈకి కాల్ చేసి మాట్లాడారు. ఇల్లు లేక ఇబ్బందిపడుతున్న బాధితురాలి సమస్యను తక్షణమే పరిశీలించి, ఈ విడతలోనే ఇల్లు మంజూరు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సమస్య ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడం, ఆయన వెంటనే స్పందించి ఆదేశించడంతోనే అధికారులు వేగంగా స్పందించారు. బుధవారం హౌసింగ్ అధికారులు ఇళ్ల సర్వేలో భాగంగా నేరుగా బాధితురాలి గుడారం వద్దకు వచ్చి వివరాలన్నీ సేకరించి ఆన్‌లైన్ సర్వే ప్రక్రియను పూర్తి చేశారు. "ఇన్నాళ్లూ ప్రతీసారి లిస్ట్‌లో పేరు వచ్చినా ఆన్‌లైన్ కాక ఇల్లు రాలేదు.. కానీ ఎమ్మెల్యే సారు జోక్యం చేసుకుని అధికారులకు చెప్పడం వల్లే ఈరోజు మా ఇల్లు సర్వే పూర్తయింది" అని బాధితురాలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి రైతు క్రాఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేసుకోవాలి

రేపల్లె ఆగస్టు12 ప్రతి రైతు క్రాప్ ఇన్స్యూరెన్స్ తప్పని సరి.....నిజాంపట్నం మండలంలోని



గరువుపాలెం మరియు అడవులదీవి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఏ మహేష్ బాబు బుధవారం పొలం పిలుస్తుంది మరియు రైతన్న మీకోసం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ 2026-27 సంవత్సరంలో ఎల్ నినో పరిస్థితుల వల్ల వర్షపాతం తక్కువగా నమోదు అవుతుందని తెలిపారు.ఈ వర్షాభావ పరిస్థితులలో రైతులు వరి సాగు చేయొద్దని తెలిపారు.ఒకవేళ పంట వేసిన రైతులు ఉంటే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపథకం కింద పంట బీమా చేసుకోవాలని తెలిపినారు ఎకరాకు వరి పంటకు 800 రూపాయలు ప్రీమియం చెల్లించినట్లయితే వారికి 40000 వరకు పంట బీమా వర్తిస్తుందని తెలియజేసినారు.వరి పంటకు 15.08.2026 ఆఖరితేదీగానిర్ణయించారు.పంట వేసిన ప్రతి రైతు పంట బీమా తప్పని సరిగా చేసుకోవాలని తెలియచేశారు.పంట వేసిన వెంటనే తమ ఆర్ ఎస్ కె సిబ్బంది ద్వారా ఈ క్రాప్ చేసుకోవాలని తెలిపారు .ఈ సంవత్సరం నూతనంగాఏ పి ఎ ఐ ఎంఎస్ 2.0విధానంలో ఎరువుల పంపిణీ చేయబడుతుందని దీనికి సంబంధించి మీ ఆర్ ఎస్ కే లలో గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర మీ పేర్లు సరి చూసుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వి. వి. ఎ ఎం సుధారాణి , యు వెంకట రమణ ఏఈఓలు టి ప్రేమ్ కుమార్,డి వి గోపి కృష్ణ పాల్గొన్నారు

## తక్కువ రోజుల్లో పండే పంటలపై రైతులు దృష్టి పెట్టాలి. ప్రత్యేక అధికారి బి శ్రీనివాస్

రాజవొమ్మంగి, ఆగష్టు 12: మండలంలోని గింజర్తి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో



భాగంగా బుధవారం అగ్రికల్చర్ పోలవరం జిల్లా ప్రత్యేక అధికారి బి శ్రీనివాస్ పర్యటించి రైతులతో మాట్లాడారు ఎల్నినో ప్రభావం వలన వర్షాలు తక్కువగా ఉంటాయని తక్కువ రోజుల్లో పండే పంటలపై రైతులు దృష్టి పెట్టాలని తెలిపారు పంట నమోదు తప్పనిసరని, రైతులు తమ పొలాల్లో వేసిన పంటలకు సంబంధిత కార్యాలయాల్లో భీమా చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అడ్డతీగల, రాజవొమ్మంగి మండల వ్యవసాయ అధికారులు సిహెచ్ శివ శ్రీనివాస్, పి చక్రధర్, ఏఈఓ భవాని, వీఏఏలు రాజేశ్వరి శివకుమార్, సాయి, భరద్వాజ్, రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ?99,748 ఆర్థిక సాయం అందజేత...

### రేకొండ పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో నామినీకి నగదు పంపిణీ..



చిగురుమామిడి/సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని రేకొండ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గోపగోని రమేష్ ఇటీవల మృతి చెందారు.ఆయన మరణంతో కుటుంబానికి రావాల్సిన పొదుపు మొత్తాలను సంఘం ప్రతినిధులు బుధవారం రజిత (నామినీ)కు అందజేశారు.రమేష్‌కు రావాల్సిన నియమిత పొదుపుల బోనస్ 12వేలు,సాధారణ పొదుపులు 7,748రూపాయలు,సామూహిక నిధి క్లెయిమ్ 1, 2ద్వారా 70వేలు,అభయ నిధి కింద 10వేలు మొత్తంగా 99,748 రూపాయల నగదును నామినీకి అందజేసినట్లు సంఘం అధ్యక్షులు చెంచాల దిలీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సైదాపూర్ సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్,సంఘ పాలకవర్గ సభ్యులు కటుకోజుల రవీంద్ర చారి, పిరాల్ల తిరుపతి, పోగుల రవీందర్, పిరిల్ల వేణు,చంచల భూమేష్,కనకం రఘు,చంచల వెంకటస్వామి,చంచల సురేష్,సమితి గణకులు అనగోని వీరన్న, సంఘ గణకులు బేరి హరీష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు అభినందనలు: పున్న గణేష్ నేత



స్టేట్ ఇంచార్జ్ అనిల్ కుమార్ 12: భారత ఎన్నికల సంఘం నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల జాబితా పరిశీలనా కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గంలోని శ్రీరామ కృష్ణాపురం డివిజన్-35 లో విజయవంతం చేసిన బిఎల్ఎ లకు, నాయకులకు, కార్యకర్తలకు డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎస్ఐఆర్ ఇంచార్జ్, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, కెఎల్ఆర్ పిఎ లు వెంకటేష్ యాదవ్, రవీందర్, గుండు హనుమంతరావు ల సూచనలు, పార్టీ పిలుపు మేరకు గత నలభై ఐదు రోజులుగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత మాట్లాడుతూ.. ఎలక్షన్ కమీషన్ చేపట్టిన ఈ ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో రేయింబవళ్లు శ్రమిస్తూ, ఎంతో బాధ్యతాయుతంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, సమర్పణను పూర్తి చేసిన ఎఈఆర్ఓ శ్రీనివాసరావు, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ నరేష్, బిఎల్ఓ లు, సూపర్వైజర్స్, బూత్ లెవెల్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి అభినందనీయమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు నమోదు, సవరణల ప్రక్రియ అత్యంత కీలకమైనదని, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో పర్యటించి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ఫారాలను సేకరించి సమర్పించడంలో కాంగ్రెస్ సైనికులు చూపిన చొరవ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తల ఐక్యతను, నిబద్ధతను చాటి చెప్పిందని, శ్రమించిన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ తరపున, వ్యక్తిగతంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన పున్న గణేష్ నేత.

## వ్యక్తిపై దాడి.. కేసు నమోదు



నందలూరు, ఆగస్టు 12మండలంలోని చింతకాయ పల్లి గ్రామంలో చుక్క శివయ్య పై అదే గ్రామానికి చెందిన చుక్క వంశి బుధవారం గొడ్డలి కట్టేతో దాడి చేయడంతో శివయ్యకు తలపై గాయమైనట్లు ఎస్సై మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చుక్క శివయ్య, వంశీకి 2 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. డబ్బుల విషయం పై ఇద్దరికి వాగ్వివాదం జరిగి వంశి దాడి చేశాడు. గాయపడిన శివయ్యను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీ సౌమ్యనాథ స్వామి హుండీ లెక్కింపు



నందలూరు, ఆగస్టు 12: కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి హుండీ ని మంగళవారం లెక్కించగా 9,87,330/- రూపాయలు వచ్చినట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుండీ ని 30 రోజులకు సంబంధించి లెక్కించడం జరిగిందని అన్నారు. వచ్చిన మొత్తాన్ని ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ సూపరిండెంట్ హనుమంతయ్య, విజిలెన్స్ అధికారి జనార్ధన్, భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి



నందలూరు, ఆగస్టు 12 ప్రతి పౌరుడు తన ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటాలని డిప్యూటీ ఎంపీడీవో, ఆడపూర్ స్పెషల్ ఆఫీసర్ ఎం. పద్మజా పిలుపునిచ్చారు. బుధవారం ఆడపూరు గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సాయి విద్యానికేతన్ హైస్కూల్ లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, హెడ్‌మాస్టర్ నాగిరెడ్డి సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ఎం. పద్మజా మాట్లాడుతూ జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములై తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని కోరారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలకు కార్యక్రమం ఉద్దేశాన్ని తెలియజేసి దేశభక్తి భావనను మరింత విస్తరించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి నరసింహులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయి

### రేనుకుంట్ల అశోక్ హసన్ పర్తి మండల అధ్యక్షుడు



హసన్ పర్తి మండలం ఆగస్టు 12 వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు డీసీసీ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఆదేశాలతో ఈరోజు మడిపల్లి, అనసాగర్, జయగిరి, సీతంపేట, గుంటూరుపల్లి, గ్రామాలలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు హసన్‌పర్తి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. హాసన్ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు రేనుకుంట్ల అశోక్ మండల ఇన్చార్జి లు ఈర్ల చిన్ని సంయుక్త ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. గ్రామంల లో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నూతన కమిటీ శ్రేణులు చురుగ్గా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిసిసి ఇంగాల వెంకట్రాం రెడ్డి మండల ఇన్చార్జ్ డిసిసి ఈర్ల చిన్ని కే. సురేష్ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు చల్ల రాకేష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపెల్లి తిరుపతి,హాసన్ పర్తి మండలం కాంగ్రెస్ పార్టీ రేనుకుంట్ల అశోక్, మండలం మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మహిళా మండల మాజీఅధ్యక్షురాలుజోరిక పూల,ఎస్సీ సెల్ హాసన్ పర్తి మండల అధ్యక్షులు కొయ్యడ సునిల్, మాజీ యూత్ అధ్యక్షులు చరణ్ మరియు మడిపల్లి విజయ్,సీతంపేట కటెస్టు సర్పంచ్ తోకల లక్ష్మారెడ్డి, అనంత సార్ దయాకర్, జయగిరి కాంటెస్ట్ సర్పంచ్ పల్లె దయాకర్,గుంటుపల్లి సీనియర్ నాయకులు చాణిక్య రెడ్డి, గ్రామ సర్పంచులు వార్డు మెంబర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తల్లో మరియు అనుబంధ సంఘాలు పాల్గొన్నాయి

## అండర్ -15 సాఫ్ట్ బాల్ ఆసియా కప్ కి ఏపీ తరఫున బరిలోకి లావులూరి అవికా రాయ్

రైల్వే కోడూరు ఆగష్టు 12 (జనం రిపోర్టర్ )తిరుపతి జిల్లా ఓబులవారి పల్లె మండలం మంగంపేట గ్రామపంచాయతీకి చెందిన లావులూరి చరణ్ కుమార్తె అండర్ 15 ఏసియా కప్ చైనాలో జరగనున్న సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపిక అయింది. మంగంపేటలోని ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న లావులూరి అవికా రాయ్ ని సాఫ్ట్ బాల్ పట్ల ఆసక్తి ఉండడంతో చెన్న రాజు పోడు ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించే వ్యాయామ ఉపాధ్యాయుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించడం జరిగింది. ఈ క్రమంలో పలు మండల స్థాయి, జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరిచింది. ఏపీ సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి సహకారంతో చైనాలో జరగనున్న ఆసియా కప్ సెలక్షన్లకు మధ్యప్రదేశ్ వెళ్లనున్నట్లు అవికారాయ్ తండ్రి లావులూరి చరణ్ ఆనందంతో తెలియజేశారు. ఏపీ తరఫున పాల్గొనేందుకు జరిగే సెలక్షన్ల కోసం ఆగస్టు నెల 24, 25 తేదీలలో ఇండోర్ స్టేడియంకు వెళ్ళనున్నట్లు తెలియడంతో పాఠశాల యాజమాన్యం, ఏపీఎండిసి సిపిఓ గోపీనాథ్, గ్రామస్తులు, బంధుమిత్రులు అవికారాయ్ కి ఉపాధ్యాయ బృందం, శ్రేయోభిలాషుల బంధువుల నుండి నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి

## చిట్వేల్ మండలం సీఐటియు ఆధ్వర్యంలో సీతారాం ఏచురి జయంతి.

: రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా చిట్వేల్ మండల కేంద్రం లో కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి 74 వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయ బాటలో నడుస్తామని ప్రతిన చేస్తున్నాము ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పందికాళ్ళ మణి, సిఐటియు మండల సమన్వయ కమిటీ కన్వీనర్ యదురూరి సుజాత, చిట్వేల్ శాఖ సభ్యులు కె శంకరయ్య ఏ సుజాతమ్మ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణ హనుమాన్ చాలీసా



జోగులాంబ, శివసూర్య ఆగష్టు 12 . గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## మతోన్మాద శక్తులపై ఏకమై పోరాడాలి - సిఐటియు కన్వీనర్ రఘు



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 12():సిపిఎం మాజీ అఖిల భారత కార్యదర్శి, మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి 74వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో అరెస్టైన ఏచూరి, ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీపై గట్టిగా విమర్శించి మేధావులను ఆకర్షించారని పేర్కొన్నారు. అనంతరం సిపిఎం పూర్తికాల కార్యకర్తగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని వివరించారు.రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించిన ఏచూరి, దేశాభివృద్ధి అంటే కార్పొరేట్ల అభివృద్ధి కాదు, సామాన్య ప్రజల అభివృద్ధి అని నొక్కి చెప్పారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలతో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, లౌకికత్వాన్ని ప్రమాదంలోకి నెట్టిందని, దీనిని అడ్డుకోవాలంటే ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల ఐక్యత అవసరమని ఏచూరి చూపిన మార్గమే పరిష్కారమని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు, రైతుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్యవతి, ఈశ్వరమ్మ, సత్యవేణి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై పోరాటం ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కు మెమోరాండం

ఇబ్రహీంపట్నం ఆగస్టు 12)జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వివరాలు ఇలాఉన్నాయి



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ సమస్యలైన 5 కరువు భత్యం వాయిదాలను మరియు పిఆర్ సి నీ వెంటనే ప్రకటిచాలి అని గౌరవ ఇబ్రహీంపట్నం మండల తహసీల్దార్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో టిఎస్ యూటీఫ్ జిల్లా కార్యదర్శి గాదె శ్రీనివాస్ రావు మండల అధ్యక్షులు డి శివకృష్ణ ప్రధాన కార్యదర్శి టి ఇమ్మన్యూల్ కార్యదర్సులు ఎస్ మమత యం స్వామి మరియు టి త్రినాథ కె నరేందర్ ప్రభాకర్ రాజేందర్ ప్రభాకర్ యంఆర్సి సిబ్బంది రవీందర్ శివ కార్తీక్ కెజిబివి ఉపాధ్యా యులు శారదా అరుణ మాధురి సరిత రాధిక సుమలత మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కార్కిడక వావుబలి పితృ తర్పణం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా/ఆగష్టు12()కాప్రా : కార్కిడక వావుబల మలయాళీ సమాజం తమ



పరమపదించిన పూర్వీకులను స్మరించుకుంటూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నిర్వహించే పవిత్రమైన ఆచారం.ప్రతి సంవత్సరం ఉదయం 6:00 గంటల నుంచి ఈ పితృ తర్పణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మరణించిన తాతలు, అమ్మమ్మలు, తల్లిదండ్రులు, అన్నదమ్ములు, పిల్లలు మరియు ఇతర బంధువులను స్మరించుకుంటూ పిండప్రదానం, తర్పణం మరియు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఈ సంవత్సరం 2026 ఆగస్టు 12న, రామ ధర్మ ప్రచార సభ -భాగ్యనగర్ ఆధ్వర్యంలో కాప్రా చెరువు కాప్రా లేక్ ఒడ్డున కార్కిడక వావుబలి పితృ తర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సంస్థ అధ్యక్షులు రామచంద్రన్ మాట్లాడుతూ, ఈ పవిత్ర కార్యక్రమానికి దాదాపు 3000 మంది భక్తులు హాజరైనట్లు తెలిపారు.సంస్థ ప్రధాన కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ, కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు భక్తులు ముందుగానే ఆన్‌లైన్‌లో తమ స్లాట్‌లను బుక్ చేసుకుంటారని తెలిపారు.ఎగ్జిక్యూటివ్ మెంబర్ జయకుమార్ మాట్లాడుతూ, పితృ తర్పణానికి అవసరమైన సామగ్రి ఏదీ భక్తులు ప్రత్యేకంగా తీసుకురావాల్సిన అవసరం లేదని, అవసరమైన అన్ని ఏర్పాట్లను రామ ధర్మ ప్రచార సభే కార్యక్రమ ప్రాంగణంలో అందుబాటులో ఉంచిందని తెలిపారు.పూర్వీకులను స్మరించుకోవడం, వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించడం మన సంప్రదాయంలో ఎంతో పవిత్రమైనది.ఈ వార్షిక పితృ తర్పణ కార్యక్రమం ద్వారా మలయాళీ సమాజం తమ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందిస్తూ, పూర్వీకుల పట్ల తమ భక్తి, గౌరవాన్ని చాటుతోంది అని అన్నారు..

## కరాటేతో విద్యార్థుల్లో శారీరక దా రుఢ్యం, ఆత్మ విశ్వాసం పెరుగు తుంది.

-నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్ట ర్ జి. వినీత్.....



నారాయణపేట జిల్లా -- ప్రతినిధి12 విద్యార్థులు చదువుతో పాటు క్రీ డలు,మార్షల్ ఆర్ట్స్‌లో రాణించా లని,కరాటే సాధనతో శారీరక దా రుఢ్యంతోపాటు క్రమశిక్షణ,ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని జి ల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.ఆగస్టు9న హైదరాబాద్ చంపాపే ట్‌లో జపాన్ షోటోకాన్ కరాటే ఆ ధ్వర్యంలో నిర్వహించిన మొద టి జాతీయ స్థాయి కరాటే పోటీ ల్లో నారాయణపేట జిల్లా కు చెందిన



విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లావిద్యార్థు లు 4బంగారు పతకాలు, 3వెండి పతకాలు, 1కాంస్యపతకం సాధించి నారాయణపేట జిల్లా కు గర్వ కారణంగా నిలిచారు. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిం చిన విద్యార్థులను, కరాటే మాస్ట ర్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అ భినందించి, ప్రశంస పత్రాలు, మె డల్స్ అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ..విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రీడలు, కరాటే వంటి మా ర్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం ద్వారా శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవుతారని తెలి పారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహిం చేందుకు ప్రతి ఒక్కరూ ముందు కు రావాలని సూచించారు.జాతీ య స్థాయి పోటీల్లో పతకాలు సా ధించిన విద్యార్థులను అభినంది స్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీ య, అంతర్జాతీయ స్థాయి పోటీ ల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో అదన పు ఎస్పీ ఎం డి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ మహేష్, టోర్నమెం ట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, జి ల్లా ప్రెసిడెంట్ అశోక్, అనిల్ కు మార్,మండలాల ఇన్చార్జిలు తా యప్ప,తేయ్యబ తదితరులు పా ల్గొన్నారు.

## వ్యసన ముక్తి ప్రతిజ్ఞా మహోద్యమానికి శ్రీకారం. చైతన్య వంతమైన పౌరులతో బలమైన సమాజం.

సింగరేణి జీఎం వెంకటాచారి...




సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 12:మాదక ద్రవ్య రహిత భారతదేశం కార్యక్రమంలో భాగంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన వ్యసన ముక్తి ప్రతిజ్ఞా మహోద్యమాన్ని సత్తుపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ వెంకటాచారి బుధవారం ప్రారంభించారు.బ్రహ్మకుమారీస్ సత్తుపల్లి శాఖ ఇన్‌చార్జి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలు, బ్యానర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికసిత్ భారత్ దిశగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు.ఆగస్టు 20 లోగా దేశవ్యాప్తంగా పది కోట్ల మందితో వ్యసన ముక్తి ప్రతిజ్ఞ చేయించేందుకు చేపడుతున్న మహోద్యమం అభినందనీయమన్నారు.చైతన్యవంతమైన పౌరులతోనే బలమైన సమాజం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.చెడు వ్యసనాలకు, మద్యపానానికి దూరంగా ఉంటూ ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్య రహిత భారతదేశ నిర్మాణమే మనందరి ధ్యేయం కావాలని ఆయన పిలుపునిచ్చారు.బ్రహ్మకుమారీస్ సత్తుపల్లి శాఖ నిర్వాహకురాలు రాధిక మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రేమ, కరుణ, సేవాభావం, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, వివిధ కార్యాలయాల్లో వికసిత్ భారత్‌లో భాగంగా వ్యసన విముక్తి ప్రతిజ్ఞా మహోద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాదక ద్రవ్య రహిత, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే ఆశయంతో దేశవ్యాప్తంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సత్తుపల్లి శాఖ బాధ్యులు వరప్రసాద్, ప్రమీల, నరసింహులు, వెంకట్రావు , ప్రైవేట్ విద్యా సంస్థల సంఘం ( టిఆర్ఎస్ ఏంఏ ) సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటాచారిని సత్కరించారు.

## విశ్వశాంతి స్కూల్‌లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం





సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 12 : న్యూ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం సహకారంతో బుధవారం విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ రామాల పిల్లలకు జ్వరం, జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత, పోషకాహారం, మంచి నిద్ర గురించి వివరించారు.డాక్టర్ ముద్దిశెట్టి ఉమేష్ చెవి, ముక్కు, గొంతు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. డాక్టర్ భీమిరెడ్డి లహరి 8, 9, 10వ తరగతి బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, యుక్త వయస్సులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు.అలాగే విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ మంచి క్రమశిక్షణతో, ఆరోగ్యకరమైన అలవాట్లతో, మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ "మంచి ఆరోగ్యం -- మంచి విద్య -- మంచి సంస్కారం... ఇవే ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన న్యూ స్టార్ ఫౌండేషన్, న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందానికి విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం నాగేశ్వరరావు, సత్యనారాయణ సత్కరించారు.

## అధికారులను నిలదీసిన సర్పంచ్ తొర్రెం చిరంజీవి.



బెజ్జూర్, ఆగస్టు 12 --:కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రజా పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మండల ప్రత్యేక అధికారి నదీమ్, విద్యుత్ ఏఈ అంజల్ కుమార్, మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఏవో నాగరాజ్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుకుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ తొర్రెం చిరంజీవి గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కుకుడ గ్రామంలో ఇప్పటివరకు పాఠశాల భవనం లేకపోవడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. అలాగే అంగన్‌వాడీ భవనం, గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని కోరారు.కుకుడ గ్రామం నుంచి కాటేపల్లి వరకు గత కొన్నేళ్లుగా రహదారి ఉన్నప్పటికీ, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రహదారి అధ్వానంగా మారిందని సర్పంచ్ పేర్కొన్నారు. ముఖ్యంగా కుకుడ రైతు వేదిక నుంచి కాటేపల్లి వరకు ఉన్న రహదారి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు, పశువుల రాకపోకలకు ఎంతో కీలకమని తెలిపారు.ఈ మార్గం ద్వారా రైతులు తమ పొలాలకు, గ్రామస్థులు వివిధ ప్రాంతాలకు, పశువులు మేత కోసం వెళ్లే పరిస్థితి ఉందని, అందువల్ల అసంపూర్తిగా ఉన్న రహదారి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు.అదేవిధంగా కుకుడ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు దరఖాస్తులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు విద్యుత్ లైన్ ఏర్పాటు కాలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి విద్యుత్ లైన్ మంజూరు చేసి పనులు ప్రారంభించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.కుకుడ గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ కార్యాలయం, విద్యుత్ సౌకర్యం, కుకుడ--కాటేపల్లి రహదారి వంటి మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సర్పంచ్ తొర్రెం చిరంజీవి సమావేశంలో అధికారులను కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సామాజిక బాధ్యత కలిగిన యు వతగా ఎదగాలి.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది.

--సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నా యక్.....



నారాయణపేట జిల్లా -- ప్రతినిధి 12 )నారాయణపేట జిల్లా న్యాయ సే వ అధికారసంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఆదేశాల మేరకు,నారాయణపేటలోని ద్వా రకా హై స్కూల్ లో బుధవారం అంతర్జాతీయ యువజనదినోత్స వం విలువైన మానవ ప్రాణాలను కాపాడేందు కు అవయవాలనుదానం చేయడం ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి సీనియర్ సివిల్ జడ్జి వింధ్యనా యక్ ముఖ్య అతిథిగా హాజరై



వి ద్యార్థులను ఉద్దేశించిప్రసంగించారు.న్యాయమూర్తి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్స రం ఆగస్టు 12 న అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపు కుంటుంది. సమాజంలో మార్పు తెచ్చే శక్తి కేవలం యువతకే సా ధ్యం అని,క్రమశిక్షణ, చదువు, ప్ర భుత్వ చట్టాల మీద అవగాహన ఉండాలి అని తెలిపారు. విద్యా ర్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాల ని కోరారు. రాజ్యాంగ లోని ప్రధా న హక్కులు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీ సెస్ అథారిటీ ఆధ్వర్యంలో అమ లవుతున్న ఉచిత న్యాయ సహా య పథకాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి యువ తకు నేరుగా న్యాయపరమైన అ వగాహన కల్పించడానికి న్యాయ సేవా సంస్థలను స్థానిక స్వపరిపా లన సంస్థలు,పాఠశాలలుకమ్యూ నిటీ కేంద్రాలతో,ప్రాథమిక హక్కు లు, విధులు కీలకమైన బాలల ర క్షణ చట్రాల గురించి యువత కు అవగాహన కల్పించడం పై జిల్లా న్యాయసేవా అధికారసంస్థ ప్రధా నంగా దృష్టి సారిస్తుందిఅన్నారు. యువతకు వారి సొంత స్థానిక స మాజాలలో చట్టపరమైన అవగా హన రాయబారులుగా శిక్షణ ఇ వ్వడం ద్వారా వారిని శక్తివంతం చేస్తుంది, తద్వారా పారదర్శకత మరియు చురుకై న వివాద పరి ష్కార సంస్కృతిని ప్రోత్సహిస్తుం ది తెలిపారు. పోక్సో చట్టం, 20 12 (లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ) పై లక్షిత సమావేశాలను నిర్వహిస్తుంది,భద్రతాభావనలు, చట్టపరమైన రక్షణలు ఫిర్యాదు చేసే విధానాలపై అవగాహన ఇచ్చారు.పోక్సోచట్టం మన యువ తకు ఒక రక్షణ కవచం. కానీ చ ట్టాలు మాత్రమే నేరాలను ఆపలే వు. వేధింపులకు వ్యతిరేకంగా గ ళం విప్పేలా మన పిల్లలకుమనం బోధించాలి. ప్రతి విద్యార్థి సురక్షి తంగా, తమ మాట వింటున్నార ని, తమకు రక్షణ ఉందని భావిం చే సమాజాన్ని మనం నిర్మించాలి ఉపాధ్యాయులకు ఆదేశించారు.-తదుపరి జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ కె. జయ చంద్ర మోహన్ మాట్లాడుతూ అవయవ కణ జా ల దాతల యొక్క తీవ్రమైన అవ సరం గురించి అవగాహన కల్పిం చారు.అవయవదానంప్రాముఖ్య త గురించివివరించారు."చదువు తోపాటు మానవత్వం చాల ము ఖ్యం. ఒక వ్యక్తి మరణా నంతరం అవయవదానం చేస్తే 8 మంది కి కొత్త జీవితాన్నిఇచ్చిన వారవుతా రు. చని పోయిన తర్వాత సమా జానికి ఉపయోగపడే గొప్ప అవ కాశం ఇది" అని విద్యార్థులకు వి వరించారు.అవయవదానంపై ఉ న్న మూఢనమ్మకాలను వదిలి ప్ర తి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఇతరులు జీవించడానికి సహాయం చేస్తూ మీరు జీవించం డి. "రెండవ జీవితాన్ని ఇవ్వడం మీ చేతుల్లోనే ఉంది." ఆదేవింద గా మీ తల్లితండులకు తెలియజే యాలని ఆజ్ఞాపించారు.విద్యార్థు లకు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే ప్రతి వి ద్యార్థితో ఉండవలసిన హెల్ప్ లై న్ నంబర్లు:1098 - చైల్డ్ హెల్ప్‌లై న్ (24x7),181- మహిళా హెల్ప్ లైన్,15100 -ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ ఉచిత న్యాయ సహాయం,112 - అత్యవసర సేవ టోల్-ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరా రు ఆదేవిందగా మీ తల్లితండుల కు తెలియజేయాలకి అని ఆజ్ఞా పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ కె. జయ చంద్ర మోహన్, చీఫ్ లీగల్ ఎయి డ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌ డ్, అడ్వొకేట్ నందునమాజీ,అలే ఖ్య, ప్రిన్సిపల్, రవీందర్ గౌడ్, ఉ పాధ్యాయులు, సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేశారు.

## ఎర్ర సత్యం ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



భూపాలపల్లి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు12జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ముదిరాజ్ బీసీ వర్గాల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు, బీసీ ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన ఎర్ర సత్యం ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. ఎర్ర సత్యం ముదిరాజ్ బీసీ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక మంచి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలు, పోరాటాలు ఎర్ర సత్యం ముదిరాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కుల సాధన కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.బీసీ ప్రజలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులు, న్యాయమైన వాటా సాధించుకోవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎర్ర సత్యం ముదిరాజ్ చూపిన పోరాట స్ఫూర్తితో బీసీ ప్రజలను ఏకం చేసి, వారి హక్కుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, నాయకులు, ముదిరాజ్ నాయకులు పాల్గొని

## ముత్యంపేట చెరుకు ప్యాక్టరీ వెంటనే తెరిపించాలి రైతులకు రవాణా చార్జీలు చెల్లించాలి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు



ఇబ్రహీంపట్నం ఆగస్టు 12జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లో వివరాలు ఇలా ఉన్నాయి ముత్యంపేట్ చెరుకు ప్యాక్టరీ వెంటనే తెరిపించాలి రైతులకు రవాణా చార్జీలు చెల్లించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి ఎన్డిఎస్ఎల్ సభా సంఘం ఛైర్మెన్ దుద్దిల్ల శ్రీధర్ బాబును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు ఈ రోజు హైద్రాబాదు లోని గాంధీభవన్ ప్రజలతో ముఖాముకి కార్యక్రమంలో భాగంలో కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు ఇటీవల కోరుట్ల నీయోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు ఘాజంగి నందయ్యతో కలిసి జువ్వాడి కృష్ణరావు ఎస్ఐఆర్ కార్యక్రమాల అమలు తీరును పరిశీలిస్తూ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లతో నిర్వహించిన పునరుచ్ఛారణ కార్యక్రమం సందర్భంగా స్థానిక చెరుకు రైతుల విన్నపం మేరకు ఆరోజు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని జువ్వాడి కృష్ణరావు రైతులకు హామీ ఇచ్చారు ఈరోజు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు చెరుకు రైతులకు ముత్యంపేట నిజాం చెక్కర ప్యాక్టరీ పరిధిలోని చెరుకు పండించిన రైతులు దూరప్రాంతంలో ఉన్న కామారెడ్డి ప్యాక్టరీకి తరలించడానికి రావాణా చార్జీలు భారమాయ్యాయని అదేవిధంగా చక్కర రికవరీ శాతం కూడా తగ్గుచున్నదని కాబట్టి టన్నుకు 400రూపాయలు రవాణా చార్జీలు చెల్లించాలని కోరారు ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని వెంటనే తెరిపించడానికి చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణరావు మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రికి పరిస్థితి విన్నవించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పినట్టు కృష్ణరావు పేర్కొన్నారు

## విద్యుత్ కరెంటు ఉచ్చుకు అటవీశాఖ బీట్ ఆఫీసర్ బలి... .

**వేటగాళ్లు ఏర్పాటు చేసినట్లు భావిస్తున్న కరెంటు ఉచ్చును తొలగించే క్రమంలో విషాదం ..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగష్టు 12 పతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పాల్వంచ రేంజ్ సింగారం వెస్ట్ బీట్ పరిధిలో అడవి జంతువుల వేట కోసం గుర్తుతెలియని వ్యక్తులు ఏర్పాటు చేసినట్లు భావిస్తున్న విద్యుత్ కరెంటు ఉచ్చును తొలగించే క్రమంలో అటవీశాఖ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. అడవిలో వన్యప్రాణుల సంరక్షణ, అక్రమ వేటను అరికట్టే చర్యల్లో భాగంగా అటవీ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో విద్యుత్ తీగలతో ఏర్పాటు చేసిన ఉచ్చు వారి దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రమాదకరంగా ఉన్న కరెంటు ఉచ్చును తొలగించే ప్రయత్నంలో బీట్ ఆఫీసర్ నవీన్ విద్యుత్ ప్రవాహానికి గురైనట్లు ప్రాథమిక సమాచారం.వన్యప్రాణులను వేటాడేందుకు కొందరు వ్యక్తులు పొలాలు, అడవి ప్రాంతాల సమీపంలో విద్యుత్ తీగలను అమర్చి ప్రమాదకరమైన ఉచ్చులు ఏర్పాటు చేస్తున్న ఘటనలు అప్పుడప్పుడు వెలుగులోకి వస్తుంటాయి. ఇలాంటి ఉచ్చులు వన్యప్రాణులతో పాటు అటవీ సిబ్బంది, పశువులు, అటవీ ప్రాంతాల్లో సంచరించే ప్రజల ప్రాణాలకు కూడా తీవ్ర ముప్పుగా మారుతున్నాయి. బీట్ ఆఫీసర్ నవీన్ మృతి ఘటనతో అటవీశాఖలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విధి నిర్వహణలో భాగంగా ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రాణాలు కోల్పోవడం పట్ల అటవీ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ఘటనపై అటవీశాఖ అధికారులు, పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. కరెంటు ఉచ్చును ఎవరు ఏర్పాటు చేశారు? ఏ ఉద్దేశంతో ఏర్పాటు చేశారు? విద్యుత్ సరఫరాను ఏ విధంగా తీసుకున్నారు? అనే అంశాలపై దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ సిబ్బంది, స్థానికులు కోరుతున్నారు.

## ప్రతిపక్షాల కుట్రతోనే మారేళ్ళపాడు పనుల్లో జాప్యం
## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని ఓరుగంటి వీరయ్య భవనందు విలేకరుల సమావేశంలో అశ్వపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి రమేష్ మాట్లాడుతూ ఎలనినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు త్వరితగతన నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని పనులను వేగవంతం చేస్తున్నప్పటికీ కొన్ని ప్రతిపక్ష పార్టీలు అడ్డంకులు సృష్టిస్తూ పనుల జాప్యానికి కారణం అవుతు రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వాన్ని బదనాం చేసే ఆలోచన చేస్తున్నారు వారి ప్రయత్నాలను తిప్పికొడుతూ అనుకున్న ప్రకారమే రేపు ఆగస్టు 15వ తారీకు మోటార్ల డ్రై రన్ జరుగుతుంది అన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా రైతులకు త్వరలోనే నీళు అందిస్తాము. మీకు చిత్తశుద్ధి ఉంటే మాతో పాటు కలిసి వచ్చి రైతులతో మాట్లాడి పనుల సహకారానికి సహకరించండి. ఒక ఒకళ్ళిద్దరూ రైతులను అడ్డం పెట్టుకొని సుమారుగా 150 మీటర్ల మేరా పనులను ఆఫ్ చేసి అడ్డంకులు సృష్టిచ వద్దని ప్రతిపక్షాలను కోరినారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్, ఉసా అనిల్, ఆవుల రవి, మట్టె భద్రారెడ్డి, గాదె వెంకటరెడ్డి, లంక మల్ల కొండలరావు, రావులపల్లి నరసింహారావు, గొల్లపల్లి నరేష్, జినుగు రాము తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీపై అపోహలు వీడాలి.. అవగాహన పెంచుకోవాలి




మంథని, ఆగస్టు 12 హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పీహెచ్‌సీ గద్దలపల్లి ఆధ్వర్యంలో బుధవారం మంథనిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ వ్యాప్తికి గల కారణాలు, నివారణ చర్యలు, చికిత్స విధానాలు, అపోహలు--నిజాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి మంథని పట్టణ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎల్లంకి వంశీ, డాక్టర్ సబ్బని శివాని పాల్గొని హెచ్ఐవీ--ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్ఐవీ సోకిన వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి అండగా నిలవాలని, వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించి శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలని సూచించారు. హెచ్ఐవీ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, అనుమానం ఉన్నవారు వైద్య సిబ్బందిని సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఐసీటీసీ కౌన్సిలర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి
## 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 12 (:సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రావి వీర వెంకయ్య భవన్లో సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొలికపోగు సర్వేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి జీవితాంతం కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం తన జీవితాంతం ఎనలేని కృషి చేశారని, భారతదేశంలో లౌకిక, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఎం కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, టౌన్ కమిటీ సభ్యులు మోరంపూడి వెంకటరావు, చావా రమేష్, ఎస్కే వలి, భాస్కర్, సైదా, జిలాని, వెంకటేశ్వరావు, మీరాజ్, రామకృష్ణ, నబి తదితరులు పాల్గొన్నారు.**

# ప్రజా ఉద్యమాల బలోపేతమే
# ఏచూరికి నిజమైన నివాళి... సిపిఎం నేతలు...



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 1):సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి 74వ జయంతి బుధవారం కాకర్లపల్లి గ్రామంలో సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చి దేశ రాజకీయాల్లో విశిష్టమైన పాత్ర పోషించారని అన్నారు. 1974లో ఎస్ఎఫ్ఐ లో చేరిన ఆయన 1975లో సిపిఎం లో చేరి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడారని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాడి అరెస్టయిన ఆయన అనంతరం జేఎన్యూ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా మూడుసార్లు ఎన్నికయ్యారని గుర్తు చేశారు. సీతారాం ఏచూరి కార్మికులు, రైతులు, పేదలు, విద్యార్థులు, యువత హక్కుల కోసం, అలాగే ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.సిపిఎం కేంద్ర కమిటీ, కేంద్ర సెక్రటేరియట్, పొలిట్ బ్యూరోలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఏచూరి 2015లో సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై 2024 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగారని తెలిపారు. విభిన్న రాజకీయ శక్తులతో ప్రజాస్వామ్య, లౌకిక ఐక్యత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం, కార్మిక, కర్షక ఐక్యతను ముందుకు తీసుకెళ్లడం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడడం ద్వారానే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ పొదిలి మారేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు కొప్పుల రమేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి, కావూరి వెంకటేశ్వరరావు, అయినంపూడి సనందరావు, దాట్ల రాంబాబు, ఆంగోతి చిట్టెమ్మ, సత్యవతి, పుష్పావతి, లక్ష్మి, పమ్మి వెంకటేశ్వరావు, బెజవాడ రాము తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ నియామకాల్లో 'రిజెక్ట్'కు రీ-ఎంట్రీ దారి?

**64 పోస్టులకు 1,285 మంది పోటీ.. ఒక్క అభ్యర్థికి ప్రత్యేక అవకాశం ఎందుకంటూ సౌందర్య ఆవేదన**




మంథని, ఆగస్టు 12 అంగన్వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియలో నిబంధనలు అందరికీ ఒకేలా వర్తించేలా చర్యలు తీసుకోవాలని మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అభ్యర్థి కోటపర్తి సౌందర్య కోరారు. బుధవారం మంథనిలోని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఒకసారి సర్టిఫికెట్ల పరిశీలనలో రిజెక్ట్ చేసిన అభ్యర్థికి తిరిగి ఇంటర్వ్యూకు అవకాశం ఎలా కల్పించారో అధికారులు స్పష్టం చేయాలని ఆమె కోరారు. పెద్దపల్లి జిల్లాలో 64 అంగన్వాడీ పోస్టులకు 1,285 మంది అభ్యర్థులు పోటీ పడుతున్న నేపథ్యంలో నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కో పోస్టుకు వందలాది మంది పోటీ పడుతున్న సమయంలో ప్రతి అభ్యర్థి దరఖాస్తును ఒకే నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ఎవరికీ ప్రత్యేక వెసులుబాటు కల్పించకూడదని ఆమె పేర్కొన్నారు. మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఓ అభ్యర్థి విషయంలో సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో అవసరమైన ధ్రువపత్రాలు లేవన్న కారణంతో అభ్యర్థిత్వాన్ని తిరస్కరించినట్లు సౌందర్య తెలిపారు. ఆ అభ్యర్థి రిజెక్ట్ అయిన విషయాన్ని గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై పెట్టారన్నారు. అనంతరం అదే అభ్యర్థి పేరు ఇంటర్వ్యూకు ఎంపికైన జాబితాలో కనిపించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆమె తెలిపారు. ఒకసారి అభ్యర్థిత్వాన్ని తిరస్కరించిన తర్వాత మళ్లీ ఏ ప్రాతిపదికన ఇంటర్వ్యూకు అవకాశం కల్పించారో అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సర్టిఫికెట్ల పరిశీలనలో అభ్యర్థిత్వాన్ని రిజెక్ట్ చేసిన తర్వాత ఆ నిర్ణయాన్ని మార్చేందుకు ఏ నిబంధన ఉందో అధికారులు స్పష్టం చేయాలని సౌందర్య కోరారు. సంబంధిత అభ్యర్థి అనంతరం అదనపు ధ్రువపత్రాలు ఏమైనా సమర్పించారా? సమర్పించి ఉంటే వాటిని ఎవరు పరిశీలించారు? గతంలో తీసుకున్న రిజెక్షన్ నిర్ణయాన్ని ఎవరు మార్చారు? ఏ కారణంతో మార్చారు? అనే వివరాలను బహిర్గతం చేయాలని ఆమె అన్నారు. నియామక ప్రక్రియలో ఒకసారి తీసుకున్న నిర్ణయాన్ని మార్చినట్లయితే దానికి సంబంధించిన పూర్తి రికార్డులు ఉండాలని, వాటిని ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.అంగన్వాడీ పోస్టులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానం ఉన్న నేపథ్యంలో దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి కూడా స్పష్టత అవసరమని సౌందర్య అన్నారు. కార్యాలయ స్థాయిలో దరఖాస్తు నమోదు లేదా ఇతర మార్గాల్లో అవకాశం కల్పించారన్న ఆరోపణలపై అధికారులు వివరణ ఇవ్వాలని కోరారు. దరఖాస్తు ఎప్పుడు నమోదైంది? ఎవరు నమోదు చేశారు? దరఖాస్తుతో పాటు ఏ ధ్రువపత్రాలు సమర్పించారు? వాటిని ఎవరు పరిశీలించారు? మొదట రిజెక్ట్ చేసిన తర్వాత మళ్లీ అభ్యర్థిత్వాన్ని ఎందుకు పరిశీలించారు? అనే వివరాలు అధికారికంగా వెల్లడించాలని ఆమె డిమాండ్ చేశారు.అంగన్వాడీ పోస్టులకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతున్నారని, ఈ నేపథ్యంలో నియామక ప్రక్రియలో చిన్న అనుమానం వచ్చినా మిగిలిన అభ్యర్థులపై ప్రభావం పడుతుందని సౌందర్య అన్నారు. తాము నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకుని, అవసరమైన ధ్రువపత్రాలతో పోటీ పడుతున్నామని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.ఒక్క అభ్యర్థికి ప్రత్యేక అవకాశం లభిస్తే నిబంధనలను పాటిస్తూ పోటీ పడుతున్న మిగిలిన అభ్యర్థులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ లేదా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని సౌందర్య కోరారు. సంబంధిత అభ్యర్థి దరఖాస్తు నుంచి సర్టిఫికెట్ల పరిశీలన, రిజెక్షన్, అనంతరం ఇంటర్వ్యూ జాబితాలో పేరు చేర్చే వరకు జరిగిన మొత్తం ప్రక్రియను రికార్డుల ఆధారంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.తమ ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అధికారులు అధికారికంగా వివరణ ఇవ్వాలని, ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అంగన్వాడీ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న ప్రతి అభ్యర్థికి సమాన న్యాయం జరగాలని సౌందర్య అన్నారు. ఒకసారి రిజెక్ట్ చేసిన అభ్యర్థికి తిరిగి అవకాశం కల్పించే పరిస్థితి ఉంటే అదే నిబంధనను ఇతర అభ్యర్థులకు కూడా వర్తింపజేయాల్సి ఉంటుందన్నారు.నియామక ప్రక్రియపై అభ్యర్థుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడానికి అధికారులు పూర్తి వివరాలను వెల్లడించాలని, ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా అర్హత కలిగిన అభ్యర్థులకే అవకాశం కల్పించాలని ఆమె కోరారు.అంగన్వాడీ నియామక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించి, అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోటపర్తి సౌందర్య డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు వల్ల
# ప్రాకృతిక నియమాల తీవ్ర ఉల్లంఘన - వెంటనే మూసివేయాలి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి ఆగస్టు 12 -- జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ డిమాండ్.--జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన జరిగిన మాజీ కార్పొరేటర్ల సమావేశం. జవహర్ నగర్ జీహెచ్ఎంసీ, కీసర సర్కిల్ వద్ద ఉన్న రాంకీ ఇంటిగ్రేటెడ్ చెత్త డంపింగ్ యార్డు గత 20 ఏళ్లుగా ప్రాకృతిక నియమాలను, పర్యావరణ పరిరక్షణ చట్టాలను తీవ్రంగా ఉల్లంఘిస్తోందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అందుకే ప్రజల న్యాయమైన, ప్రజాస్వామికమైన డంపింగ్ యార్డు సమస్యపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మల్కాజిగిరి ఎం.పి.ఈటేల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గార్లు సుముఖంగా ఉన్నారని అన్నారు. 2026, ఆగస్టు-12, బుధవారం రోజు, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల ప్రగతినగర్, నీలం రాంచంద్రయ్య భవన్ లో డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారానికి జరుగుతున్న సన్నాహక కార్యక్రమంలో బాగంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన మాజీ ప్రజా ప్రతినిధుల సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్ డంపింగ్ యార్డు మూసివేత డిమాండ్ ను బలపరిచారు. ప్రజా క్షేత్రంలో మరింత ఉధృతంగా తీసుకెళ్ళేందుకు శుక్రవారం రోజు అనగా14 వ తేదీన మరోసారి కార్పొరేట్ల సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని, జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీలో తమవంతు బాగస్వామ్యం ఉంటుందని స్పష్టం చేశారు. జెండాలు, పార్టీలు, వ్యక్తిగత అభిమానాలకు అతీతంగా జరిగే ప్రజల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కు కొరకు తమ మద్దతు, సహకారం ఉంటుందని ఆలూరి రాజశేఖర్ సంగీత ప్రకటించారు.భూగర్భ జల కాలుష్యం, సుమారు కోటి యాభై లక్షల మంది విసర్జించే హైదరాబాద్ నుండి తరలి వస్తున్న రోజుకు వేల టన్నుల చెత్త నుండి వచ్చే లీచేట్ నీరు భూమిలోకి ఇంకి, చుట్టుపక్కల నాలుగు మండలాల గ్రామాల ప్రజల బోర్ల నీరు విషపూరితం అయ్యాయని గొడుగు వేణు గుర్తుచేశారు. చెరువులు, కుంటలు, భూగర్భ జలాల నుండి తాగేందుకు ఒక్క చుక్క మంచి నీరు కూడ ఉపయోగ పడని ప్రాంతంగా జవహర్ డంపింగ్ భ్రష్టు పట్టించిందని ఎ.సుబ్రహ్మణ్యం ఆరోపించారు.గాలి కాలుష్యం వలన దుర్గంధం, చెత్త కుళ్లడం వల్ల వెలువడే మీథేన్, అమ్మోనియా వంటి విష వాయువులతో పిల్లలు, వృద్ధులు ఉబ్బసం, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారని మేక లలిత యాదవ్ ఎత్తిచూపారు.ప్రకృతి విధ్వంసానికి కారణ భూతమైన రాంకీ సంస్థ వేల ఎకరాల సారవంతమైన భూమిని చెత్త కుప్పగా మారిందని మనోధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మనుషులు, పక్షులు, జంతువుల ప్రాణాలను తీస్తూ విలువైన, సారవంతమైన నేలను, వ్యవసాయాన్ని పూర్తిగా నాశనమై పోయిందని బింగి సతీష్ గౌడ్ ఆవేదన చెందారు. ప్రజారోగ్య సంక్షోభం, దుర్వాసన, దోమలు, ఈగల వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్ కేసులతో ప్రజలు మానసిక, శారీరిక బాదలను అనుభవిస్తున్నరని కె.సాయికుమార్ తెలియజేశారు.ప్రభుత్వం పర్యావరణ అనుమతులు, ప్రజల అభిప్రాయం లేకుండానే ఈ డంపింగ్ యార్డును విస్తరిస్తోందని, ఇది రాజ్యాంగం ఇచ్చిన పరిశుభ్రమైన వాతావరణంలో జీవించే హక్కుకు పూర్తి విరుద్ధం అని ఆర్.ఎస్. శ్రీనివాస్, పల్లపురవి అన్నారు. ఐ.ఎఫ్.టి.యు. మరియు కోశాధికారి పిశివబాబు, మాజీ ఉపసర్పంచ్, గౌరవ సలహాదారులు ఆర్.నర్సింహా గౌడ్, బీఆర్ఎస్ కొండల్ ముదిరాజ్, ఆలూరి రాజశేఖర్, సిపిఐ తోటపల్లి శంకర్, సిపిఎం శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ అనురాధ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్, పిడిఎం చంద్రమౌళి, పిఓడబ్ల్యూ(విముక్తి) గడిపె సునీత తదితరులుజవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డును వెంటనే మూసివేయాలని, కలుషితమైన భూమి, నీటిని శుద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని,ప్రభావిత గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యం, ప్రత్యామ్నాయ తాగునీరు ఏర్పాటు చేయాలనిచెత్త నిర్వహణకు వికేంద్రీకృత, ప్రాకృతిక పద్ధతులను అమలు చేయాలని పై సమావేశంలో గొంతెత్తి నినదించారు. ప్రకృతిని, ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ పోరాట కమిటీ లక్ష్యం అని ప్రజాప్రతినిధుల ముందు స్పష్టం చేశారు.

## నకిరేకల్ నియోజకవర్గం లోని పలు ఆలయాలలో జరగనున్న ఉత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. నకిరేకల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో జరగనున్న ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు.నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. అనంతరం చిట్యాల పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రత మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే వేముల వీరేశం కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధార్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో మంచి సందేశం వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నన్నారు.

## నీటి ప్రతి చుక్కను పొదుపు చేసుకోవాలి

రాబోయే నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు: సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) ఆగష్టు 12 : రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే ప్రజలను అప్రమత్తం చేసి నీటిని పొదుపుగా వినియోగించేలా అవగాహన కల్పిస్తున్నామని దుబ్బ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ అన్నారు. బుధవారం దుబ్బ తండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ అధికారి నరేందర్, గ్రామ కార్యదర్శితో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రతి ఒక్కరూ అవసరానికి మాత్రమే వినియోగించాలని, నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయవద్దని గ్రామస్థులకు సూచించారు. వర్షాలు సకాలంలో కురవకపోయినా, నీటి వనరుల్లో నీటి నిల్వలు తగ్గినా భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సమస్య వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే ప్రజల్లో అవగాహన కల్పించి నీటి పొదుపు చర్యలు చేపట్టడం ఎంతో ముఖ్యమన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం నీటిని బాధ్యతగా వినియోగించాలని, అవసరం లేకుండా కుళాయిలు తెరిచి ఉంచడం, నీటిని వృథాగా పారబోయడం చేయవద్దని కోరారు. గ్రామంలో ఎక్కడైనా నీటి వృథా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. “నీరు మనందరి జీవనాధారం. ఈరోజు మనం నీటిని పొదుపు చేస్తేనే రేపటి తరాలకు నీటిని అందించగలం. నీటి సమస్య వచ్చిన తర్వాత ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే జాగ్రత్తగా నీటిని వినియోగించాలి. దుబ్బ తండలో నీటి ఎద్దడి రాకుండా ప్రజల సహకారంతో అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపడతాం” అని సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ తెలిపారు. గ్రామంలోని నీటి వనరులను సంరక్షిస్తూ, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేలా ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.

## హర్ ఘర్ తిరంగా -- దేశభక్తికి ప్రతీక!

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ..దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా'



కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి తన నివాసంపై జాతీయ పతాకమైన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. జెండా మన గర్వం... దేశం మన బాధ్యత!తిరంగా ప్రతి ఇంటా ఎగరాలి -- దేశభక్తి ప్రతి హృదయంలో నిండాలి.

## నీట్, జేఈఈలకు లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 12 ఇంటర్ పూర్తి చేసిన వెనుకబడిన తరగతుల (బీసీ) విద్యార్థులు జాతీయ స్థాయి వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ప్రముఖ వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నట్లు బీసీ గురుకులాల ఉమ్మడి కామారెడ్డి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త సి. రాధికా తెలిపారు. నీట్-యూజీ, జేఈఈ-2027 ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత లాంగ్‌టర్మ్ రెసిడెన్షియల్ శిక్షణ అందించనున్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన, నీట్, జేఈఈ-2026లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శిక్షణకు అర్హులు. ఎంపిక విధానంవిద్యార్థులకు మెరిట్, సీట్ల లభ్యత ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. దరఖాస్తుల సంఖ్యను బట్టి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదు. రెండు కేంద్రాల్లో శిక్షణఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ 16వ తేదీ వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా బాలికలకు నీట్‌లో 100, జేఈఈలో 40 సీట్లు, బాలురకు నీట్‌లో 50, జేఈఈలో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి. బాలికలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల, నాగోల్‌లో, బాలురకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల,అబ్దుల్లాపూర్‌మెట్‌లో లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నారు. ఉచిత వసతి, స్టడీ మెటీరియల్విద్యార్థులు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. నిపుణులైన అధ్యాపకులతో బోధన, ఉచిత వసతి, స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు ప్రత్యేక ప్రణాళికతో తరగతులు నిర్వహిస్తారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు మాక్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీసీ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణను బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సి రాధికా. సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని నీట్, జేఈఈలో ఉత్తమ ఫలితాలు సాధించి వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు 56వ డివిజన్లో బుధవారం పర్యటించారు.56వ డివిజన్లోని వివేక నగర్,జవహర్ కాలనీ,పరిమళ కాలనీ,



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు12(:వర్ధన్నపేట నియోజకవర్గ శ్రీ సాయి నగర్ కాలనీలలో సుమారు 3.85కోట్ల నిధులతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తూ డివిజన్ల రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని,డివిజన్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అనంతరం గోపాలపురం జంక్షన్లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు కాలనీ వాసులకు గతంలో ఎమ్మెల్యే ని కలిసి సహాయం కోరడంతో వారికి బుధవారం ఎమ్మెల్యే 2.5లక్షల రూపాయలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ అధ్యక్షులు కొంకా హరిబాబు,ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కందుకూరి పూర్ణచందర్,కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి దూలం సదానందం,సీనియర్ నాయకులు చింత రమేష్,మర్రి ప్రభాకర్,దూలం పరమేష్,చింతరెడ్డి రవీందర్ రెడ్డి,నలుబాల దామోదర్, చిప్ప ప్రభాకర్,బోనగాని రాంప్రసాద్,రమేష్,డివిజన్ మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత,మహిళ నాయకురాలు పల్లకొండ సరోజన,గుగులోతు స్వరూప,అన్న విజయ, యూత్ నాయకులు లావుడియా రవి నాయక్, పాలకొండ విజయ్ సూర్య, ఇమ్మడి రాజీవ్,సుందర్, రామకృష్ణ,సందీప్ ప్రేమ్ సాగర్,మహమ్మద్ రియాజ్, కిషోర్,గొల్లపల్లి చిరంజీవి, రవి,వంశీ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళి

సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

ఘనంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతి

వైరా ఆగస్టు 12::ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు్న సీపీఐ(ఎం) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతి కార్యక్రమం సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, లౌకికవాదానికి విశేషమైన సేవలు అందించారని అన్నారు. దేశంలో మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేసేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, యువత హక్కుల కోసం సీతారాం ఏచూరి సాగించిన పోరాటానికి గులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి నిజమైన నివాళని భూక్యా వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, భూక్యా శామ్య, భూక్యా విజయ, దేవబత్తిని వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి -- --- నిర్మాణ పనుల జాప్యంపై కలెక్టర్ అసంతృప్తి ..

:వనపర్తి జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు .బుధవారం వనపర్తి పట్టణంలో నిర్మాణంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో వేగంగా సాగకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ప్రారంభించి ఇప్పటికే చాలా కాలం గడిచినందున ఇకపై ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన నేపథ్యంలో పాఠశాల, జూనియర్ కళాశాల భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడంపై ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ అంచనాలను పెంచకుండా, ఇప్పటికే ఉన్న అంచనాల ప్రకారమే పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నెలాఖరులోగా బేస్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చేపట్టాల్సిన ప్రతి పనికి సంబంధించిన స్పష్టమైన కార్యాచరణ షెడ్యూల్‌ను సిద్ధం చేసి సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి భవన నిర్మాణ పనులను లక్ష్యాల మేరకు పూర్తి చేసి, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. కలెక్టర్ తో పాటు జెడ్పి సీఈవో యాదయ్య, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మానవత్వమే మార్గం.. సేవే లక్ష్యం -- డా. రవి బదావత్

మృతుడి కుటుంబానికి రూ.5 వేల

ఆర్థిక సహాయం.. కష్టకాలంలో అండగా నిలిచిన మిషన్ వాక్ రిహాబిలిటేషన్ వ్యవస్థాపకుడు

, ఆగష్టు 12 : మానవత్వాన్ని మార్గంగా చేసుకుని, సేవను లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు మిషన్ వాక్ రిహాబిలిటేషన్ వ్యవస్థాపకుడు డా. రవి బదావత్. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ తన సేవా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. సింగరేణి మండలం మాదారం పరిధిలోని కొత్తతండాకు చెందిన అజ్మీరా పకీరా ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న డా. రవి బదావత్ వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డా. రవి బదావత్ మాట్లాడుతూ.. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఆప్తుడిని కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు మనోధైర్యం కల్పించడం కూడా అవసరమని పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మిషన్ వాక్ రిహాబిలిటేషన్ సంస్థ వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలుస్తుందని డా. రవి బదావత్ తెలిపారు. సమాజంలో వెనుకబడిన, ఆపదలో ఉన్న కుటుంబాలకు తనవంతు సహకారం అందించడమే సేవా లక్ష్యమన్నారు. కష్ట సమయంలో తమ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన డా. రవి బదావత్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అందించిన సహాయం మరువలేనిదని పేర్కొన్నారు. మానవత్వమే మార్గం.. సేవే లక్ష్యం అనే సందేశంతో డా. రవి బదావత్ అందిస్తున్న సేవలు స్థానికంగా పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం 91వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

)బుధవారం ఏఐఎస్ఎఫ్ 91 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాశ్ నాయక్ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణంలోని వీఐఐటి జేఈఈ అకాడమీ జూనియర్ కాలేజ్ లో ఘనంగా జండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ ఒక్క జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ పాల్గొని జెండాను ఎగరవేసి అనంతరం మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అనేది 1936 ఆగస్టు 12న ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లోని లక్నో నగరం బెనారస్ విశ్వవిద్యాలయంలో స్వతంత్ర ఉద్యమంలో విద్యార్థులు ఉద్యమించినప్పటికీ దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో విద్యార్థి సంఘం అవసరమని భావించి ఉత్తరప్రదేశ్ డిగ్రీ విద్యార్థులు ప్రేమ

## నీటి లభ్యత లేనందున వరి సాగు చేయవద్దు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి ఎల్‌నినో పరిస్థితుల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల



నరసరావుపేట: ఆగస్టు-12(వై రాజు)నీటి లభ్యత లేనందున వరి సాగు చేయవద్దుప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలిఎల్‌నినో పరిస్థితుల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలిజిల్లా కలెక్టర్ కృతిక శుక్లజిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావ పరిస్థితులు మరియు నాగార్జునసాగర్ కుడి కాలువ ద్వారా సాగునీటి విడుదలకు అవకాశం లేని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగు చేపట్టవద్దని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న పరిమిత నీటిని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో ఖరీఫ్ 2026 పంటల పరిస్థితి, వర్షపాతం లోటు, నీటి లభ్యత మరియు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే కార్యాచరణపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈ కాలానికి సాధారణ వర్షపాతం 270.75 మి.మీ. కాగా, ఇప్పటివరకు 162.52 మి.మీ. మాత్రమే నమోదై 39.97 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి సమావేశంలో తెలిపారు. ఖరీఫ్ 2026లో 1,57,932 హెక్టార్ల సాధారణ పంట విస్తీర్ణానికి గాను ఇప్పటివరకు 39,758 హెక్టార్లలో పంటలు సాగు చేసినట్లు వివరించారు. వరికి బదులుగా తక్కువ నీటి పంటలు: నీటి లభ్యతపై స్పష్టత లేని పరిస్థితుల్లో వరి సాగు చేయడం వల్ల పంట మధ్యలో నీటి కొరత ఏర్పడి రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున, రైతులు ముందుగానే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వరి స్థానంలో మొక్కజొన్న, కంది, మినుము, పెసర, సజ్జ, కొర్ర, వరిగ, ఆముదం, కూరగాయలు, గడ్డి జొన్న తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేసుకునేలా రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో, వరికి బదులుగా రైతులు సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్న ప్రత్యామ్నాయ పంటలు మరియు వాటి విస్తీర్ణ వివరాలను తక్షణమే సేకరించి, మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. రైతులు నష్టపోకుండా ముందస్తు నిర్ణయం: నీరు లేకుండా వరి సాగు ప్రారంభించి, తరువాత నీటి కోసం ఇబ్బంది పడే పరిస్థితి రాకుండా రైతులు ముందుగానే పంట ఎంపికలో జాగ్రత్త వహించాలని కలెక్టర్ కోరారు. సాగునీటి లభ్యతను నిర్ధారించుకోకుండా వరి సాగు చేపట్టవద్దని, వ్యవసాయ అధికారులు మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బంది ప్రతి గ్రామంలో రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. “నీరు ఉన్నప్పుడే వరి -- నీరు లేని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలే రైతుకు రక్షణ” అనే సందేశాన్ని రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. “రైతన్న మీకోసం” ద్వారా గ్రామస్థాయిలో ప్రచారం“రైతన్న మీకోసం” కార్యక్రమంలో భాగంగా రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఇంటింటికీ, పొలం పొలానికి వెళ్లి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు కరపత్రాల ద్వారా వరి సాగు వల్ల అధిక నీటి అవసరం, ప్రస్తుత నీటి లభ్యత, ఎల్‌నినో పరిస్థితులు మరియు ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలను వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, పశుసంవర్ధక, మత్స్య, సాగునీటి వినియోగదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులతో సమన్వయం చేసుకుని



గ్రామస్థాయి ఎల్‌నినో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యతప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని వ్యవసాయ అవసరాలతో పాటు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యంత పొదుపుగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను పెంపొందించడం కోసం చిన్న, సన్నకారు రైతుల పొలాల్లో నీటి గుంటల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటిని పునర్వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని మత్స్యశాఖ అధికారులను సూచించారు. రైతులు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును నివారించి, తక్కువ నీటితో మంచి దిగుబడి పొందగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా నీటిని సంరక్షించడంతో పాటు పంట నష్టాల నుంచి తమను తాము రక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, డీఆర్‌డీఏ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, డ్వామా, సాగునీటి శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భీమవరం నియోజకవర్గం పట్టణ 0 లో టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు



ప్రతినిధి భీమవరం ఆగస్టు 12 పట్టణంలో రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు కే బి సి చైర్మన్ గంట త్రిమూర్తులు ఈ సందర్భంగా ప్రభుత్వం పథకాలు ఏ విధంగా అందుతున్నాయి స్థానిక సమస్యలపై ఆరా తీసి సమస్యలు పరిష్కారానికి అధికారులకు సూచనలు చేసిన కోళ్ల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో షా బీ నా బేగం య ల మ శీ చి శ్రీనివాస్ ఖలీల్ రబ్బని పడమటి వెంకటేశ్వరరావు ఫిరోజ్ హైమావతి సత్య పుత్ర య్య రావూరి కృష్ణ అప్పారావు గంధం రాధ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

## 2 వ రోజు ఐసీడీస్ ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి-- 2 ఫేజ్--1 శిక్షణ కార్యక్రమం నిర్వహణ



భీమవరం, ఆగస్టు 12 భీమవరం అర్బన్, రూరల్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బందికి మంగళవారం చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాలలో జ్ఞానజ్యోతి--2 ఫేజ్--1 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేయాల్సిన ఆట ఆధారిత విద్య, తల్లిదండ్రుల భాగస్వామ్యం, పిల్లల అభివృద్ధి అంచనా, సమ్మిళిత విద్య వంటి కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణలో చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు అనుసరించాల్సిన బోధనా విధానాలు, పిల్లల అభ్యాస పురోగతిని అంచనా వేసే పద్ధతులు, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించే చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఈరోజు అబ్జర్వర్ గా సత్య శ్రీ పాల్గొని శిక్షణ తరగతులను పరిశీలించారు ఎంఈఓ--2 కృప్ ఆనంద్, కే ఆర్ పి లు సాయిరామ్ తదితరులు వివిధ అంశాలపై శిక్షణ అందించారు. భీమవరం అర్బన్, రూరల్ ప్రాంతాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కూటమి పాలనలోగ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ఎజెండా

ఇంటింటికీ కూటమి సంక్షేమ పథకాలు కార్యక్రమంలో తెదేపా నాయకులు.



తుగ్గలి ఆగస్టు 12. మండల పరిధిలోని చిన్న జొన్నగిరి గ్రామంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ నేతలు "ఇంటింటికి సంక్షేమం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు,సంఘాల కృష్ణ జయరాముడు, లక్ష్మణ స్వామి,హోటల్ మల్లీ, సోము, అశోక్, ఆధ్వర్యంలో తెదేపా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ చొరవతో తుగ్గలి మండలంలో పెన్షన్లు, ఆరోగ్య, విద్య, రైతు సంక్షేమ పథకాలపై ప్రజలకు సకాలంలో అందుతున్నాయన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడి ఇంటికి చేరేలా కూటమి కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తెన వెంకటరాముడు, మాజీ సర్పంచ్ ఓబులేష్, ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్ప వేణు, బాలన్న, తిమ్మయ్య, వెంకటస్వామి, ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్, మిద్దె రవి, మిద్దె వెంకటేష్, బర్మా వీరేష్, నీల మనోహర్, కె అంజి, జై చంద్ర, ఎం రాము, జి నాగార్జున, ఎం సుంకన్న,అక్బర్ బాషా, కోటేష్ గౌడ్, చక్రపాణి, తిమ్మప్ప, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినోపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏవో సురేష్ బాబు.

తుగ్గలి: ఆగస్టు 12 ( మండల పరిధిలోని ఉపర్లపల్లి గ్రామంలో బుధవారం ఎల్ నినో నేపథ్యంలో తుగ్గలి మండలంలో రైతులకు అవగాహన, క్షేత్ర సందర్శన కార్యక్రమం ఏవో సురేష్ బాబు నిర్వహించారు . ఎన్ఏఆర్ఎస్ నంద్యాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ కర్నూలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. సమగ్ర పోషక యాజమాన్యం, తేమ సంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.కంది, సజ్జ, వేరుశనగ పంటలను సందర్శించారు. బెట్ట పరిస్థితుల్లో పొటాషియం నైట్రేట్ 5 గ్రా/లీ, 19-19-19 10 గ్రా/లీ లేదా యూరియా 20 గ్రా/లీ పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు డా.శివరామకృష్ణ, డా.నసీరుద్దీన్, డా.జయలక్ష్మి, డా.సతీష్ బాబు సూచించారు.ఏవో సురేష్ బాబు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలు, పంట బీమా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీనారాయణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## అమరావతి ఛాంపియన్షిప్ కు ఎంపికైన తుగ్గలి క్రీడాకారులు అభినందించిన వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్




తుగ్గలి: ఆగస్టు 12కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన అమరావతి ఛాంపియన్షిప్ జిల్లా స్థాయి యు -23, యు -17 బాలుర ఖో-ఖో సెలక్షన్స్ టోర్నమెంట్ లో తుగ్గలి క్రీడాకారులు అద్భుతంగా క్రీడా నైపుణ్యాన్ని చూపించి ఆడారని.తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దీ.అనిల్, మహేష్, శివ, కార్తీక్, సాయి, హరికృష్ణ, అభి, నవీన్ రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్షిప్ టోర్నమెంట్ కు ఎంపికయ్యారని పత్తికొండ నియోజకవర్గ గేమ్స్ ఒ స్పోర్ట్స్ ఇన్చార్జి చందు నాయక్,తెలిపారు.క్రీడాకారులను ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## డీఎస్సీ అభ్యర్థులకు ఈ నెల 17న ప్రత్యేక శిక్షణ తరగతులు



ఆగస్టు 12. అల్లూరి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి,గుమ్మడి సంధ్యారాణి, ఈ నెల 10న అరకు వేలి లో నిర్వహించిన ఆదివాసీ ఉత్సవాల సందర్భంగా చేసిన ప్రకటన మేరకు, త్వరలో డీఎస్సీ పరీక్ష జరగనున్న నేపథ్యంలో పాడేరు డివిజన్ పరిధిలోని డీఎస్సీ అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్,నిశాంతి,టి తెలిపారు.ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు పాడేరులోని శంకరన్ ఆడిటోరియంలో ఒకరోజు ఓరియంటేషన్, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.గతంలో డీఎస్సీ పరీక్షల్లో టాపర్లుగా నిలిచి, ప్రస్తుతం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఈ ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు పరీక్షా సన్నద్ధత, పరీక్షా విధానం, ముఖ్యమైన అంశాలు, మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై వారు మార్గదర్శకత్వం అందించనున్నారని తెలిపారు.డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఈ నెల 17న శంకరన్ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు జరిగే శిక్షణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై ప్రయోజనం పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## "నాయకుల తీరు మారదు... ప్రజలే తిరుగుబాటు చేయాలి!"



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 12 "తిరుగుబాటు సమయం వచ్చింది" జె. ఎ.సి చెలిమప్పసేవలు చేయవలసిన రాజకీయ నాయకుల తీరు మారదు. ఎందుకంటే వాళ్లకు మారాల్సిన అవసరమే లేదు.టు వచ్చేదాకా కాళ్ల మీద పడతారు. ఓటు పడ్డాక కాలు మీద కాలు వేసి కూర్చుంటారు. ప్రజల సొమ్ము దోస్తారు. ప్రజల భూములు కాజేస్తారు. అడిగితే కేసులు పెడతారు.75 ఏళ్లుగా ఇదే కదా జరుగుతుంది?మరి మనం ఇంకా ఎంతకాలం చూస్తాం?ఇప్పుడు ఒకటే మార్గం ఉంది:లిప్రజలే తిరుగుబాటు చేయాలి!ఓటు అనే ఆయుధంతో తిరుగుబాటు చేయాలి. ప్రశ్నించే గొంతుతో తిరుగుబాటు చేయాలి. రోడ్డు మీదకు వచ్చి తిరుగుబాటు చేయాలి.లబ్ధిదారులుగా కాదు... పౌరులుగా తిరుగుబాటు చేయాలి!మన హక్కుల కోసం మనమే పోరాడాలి. మన ఆత్మగౌరవం కోసం మనమే నిలబడాలి.నాయకుడు మారేదాకా ఎదురు చూడొద్దు. మనమే నాయకత్వం తీసుకోవాలి.ఎందుకంటే... ఈ దేశానికి యజమానులు మనం. వాళ్లు ఉద్యోగులు మాత్రమే!జాగో! జాగో! జె ఎ సి తిరుగుబాటు బావుటా ఎగురుతుంది!1. నాయకుల తీరు మారదు... మనం మార్చాలి! ప్రజల తిరుగుబాటుతో!2. సేవ చేయని నాయకుడికి ఓటు వేయొద్దు. తిరుగుబాటు చేయండి!3. మనం లబ్ధిదారులం కాదు. మనమే యజమానులం!జేఏసీ చెలిమప్ప ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు కళ్యాణదుర్గం

## నేడే కర్నూల్ పర్యటనను విజయవంతం చేయండి

అక్రమంగా అరెస్ట్ చేసిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించనున్న వైఎస్ జగన్




తుగ్గలి ఆగస్టు 12. )నేడు కర్నూల్‌కు విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ రెడ్డి, కర్నూల్ జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, తుగ్గలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి,సీనియర్ వైసీపీ నాయకులు గుంత రఘు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజకీయ కక్షతో అక్రమ కేసులు పెట్టి ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి ని అన్యాయంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. నేడు కర్నూల్ జైలులో శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి విరూపాక్షి ని మూలాఖత్ చేసి, వారికి సంఘీభావం తెలియజేయనున్నారని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, నాయకులకు అండగా నిలిచేందుకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జగన్ పర్యటనను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చరు.

## ఉరుకుందలో శ్రావణ శోభ.. నేటి నుంచి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు,!

కౌతాళం, ఆగస్టు 12 ):కర్నూలు జిల్లా కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రతిష్టాత్మకమైన శ్రావణమాస ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. శ్రావణమాసం సందర్భంగా స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది శ్రావణమాసం నెల రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.భక్తుల రద్దీ దృష్ట్యా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత, క్యూలైన్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించనున్నారు.శ్రావణమాసంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు ఉరుకుందకుతరలివస్తుండటంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక సందడితో.కళకళలాడనున్నాయి.



## ఉరుకుందకు రోడ్డు కష్టాలు.. పట్టించుకునే నాథుడే లేడు

కౌతాళం ప్రతినిధి ఆగస్టు 12 ):శ్రావణమాస ఉత్సవాలతో ఉరుకుందకు భక్తుల తాకిడి పెరుగుతున్న వేళ.. ఉరుకుందలో సరైన రోడ్డు వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కోసిగి మండలం నుంచి ఉరుకుందకు వచ్చే ప్రజలకు రహదారి పరిస్థితి మరింత ఇ బ్బ ం ది క ర ం గా మారింది.అక్కడక్కడా గుంతలు, దెబ్బతిన్న రహదారులు, అధ్వానంగా మారిన రోడ్లతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ప్రజలతో పాటు శ్రావణమాసంలో ఆలయానికి వచ్చే భక్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది.ఉరుకుంద శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శ్రావణమాసంలో వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులుతరలివస్తుంటారు. ఇలాంటి సమయంలో రోడ్ల పరిస్థితి మెరుగుపరచాల్సిన అవసరం ఉన్నప్పటికీ రోడ్డు సమస్యపై మాట్లాడే నాథుడే లేకపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతోంది.కోసిగి మండలంతో పాటు ఉరుకుందకు వచ్చే ప్రధాన రహదారులను అధికారులు పరిశీలించి, గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. శ్రావణమాస ఉత్సవాల నేపథ్యంలో కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



## అల్లూరి జిల్లా చింతపల్లిలో అంతర్జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహణ




అల్లూరి జిల్లా చింతపల్లి స్ ఆగస్టు 12 : అల్లూరి చింతపల్లిలోని అమరావతి వృత్తి విద్యా జూనియర్ కళాశాల, శ్రీ విద్య వృత్తి విద్యా జూనియర్ కళాశాలల్లో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు ప్రసంగిస్తూ దేశాభివృద్ధిలో నేటి యువత పాత్ర అత్యంత కీలకమైనదని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ, కేవలం వ్యక్తిగత భవిష్యత్తుపైనే కాకుండా సామాజిక అంశాల పట్ల




కూడా బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రతినిధి సుబ్బారావు విద్యార్థులకు అంతర్జాల నేరాలు (సైబర్ క్రైమ్) పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమగ్రమైన అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిరోధానికి విద్యార్థులు ప్రతిజ్ఞ పూనాలని, సమాజంలో ఈ దురాచారాన్ని నిర్మూలించడంలో యువశక్తిని ఏకం చేయాలని కోరారు.ఈ వేడుకల్లో అమరావతి కళాశాల ప్రధానాచార్యులు ఎస్. నాగార్జున అధ్యక్షత వహించగా, అధ్యాపకులు మంగ, రాంబాబు, నానాజీతో పాటు 89 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే శ్రీ విద్య కళాశాల తరపున ప్రతినిధి సి. రామకృష్ణ, ప్రధానాచార్యులు వంతల వెంకన్న, ఉప ప్రధానాచార్యులు ఎస్. కమల కుమారి, అధ్యాపకులు జె. చిన్నతల్లి, కె. ఉపేంద్ర, వంతల నూకరాజు, సహాయకులు వి. రామకృష్ణ మరియు 102 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరితో పాటు వాసవ్య మహిళా మండలి బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "యువత తలుచుకుంటే తలరాత మార్చగలదు" అనే స్ఫూర్తిదాయక సందేశంతో ఈ అవగాహన సదస్సు ముగిసింది.

## : ఉరుకుంద పాఠశాలకు ప్రహరీ గోడ కరువు.. భక్తుల వాహనాలకు పార్కింగ్‌గా మారిన స్కూల్ ప్రాంగణం

నాడు నేడు లో ఎందుకు ప్రహరీ గోడ ఎందుకు నిర్మాణం జరగలేదు?

కౌతాళం ప్రతినిధి ఆగస్టు 12 ఉరుకుంద శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాస



ఉత్సవాలు ప్రారంభమైన వేళ.. స్థానిక పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం మరో సమస్యగా మారింది. పాఠశాల ప్రాంగణం చుట్టూ రక్షణ గోడలేకపోవడంతో భక్తులు తమ వాహనాలను పాఠశాల ఆవరణలోనే నిలిపివేస్తున్న పరిస్థితి నెలకొంది. శ్రావణమాసంలో ఉరుకుందకు భక్తుల రద్దీ భారీగా పెరుగుతుంది. దీంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు పాఠశాల ప్రాంగణంలోకి చేరుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీంతో విద్యార్థులకు ఉపయోగపడాల్సిన పాఠశాల ఆవరణ పార్కింగ్ ప్రదేశంగా మారుతున్న పరిస్థితి నెలకొంది.ప్రహరీ గోడ లేకపోవడంతో పాఠశాల ప్రాంగణానికి రక్షణ లేకపోవడంతో పాటు, పాఠశాల సమయంలో వాహనాల రాకపోకలు విద్యార్థులకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇన్ని సంవత్సరాలుగా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం ఎందుకు జరగలేదనే ప్రశ్నలు కూడాతలెత్తుతున్నాయి. విద్యార్థుల భద్రత, పాఠశాల ఆస్తుల రక్షణ కోసం ప్రహరీ గోడ అవసరం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున పాఠశాల ప్రాంగణాన్ని పార్కింగ్‌కు ఉపయోగించకుండా ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని, అదే సమయంలో పాఠశాలకు శాశ్వత ప్రహరీ గోడ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు పోలీసుల అవగాహన సదస్సు



చిలకలూరిపేట: ఆగస్టు-12 జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు) స్థానిక ఏఎంజీ ఇంటర్నేషనల్ కళాశాల మరియు ఐటీఐ విద్యార్థులకు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సీఐ పి. రమేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఏఎంజీ కళాశాల విద్యార్థినులకు మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, మహిళల భద్రత , సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే, ఏఎంజీ ఐటీఐ విద్యార్థులను ఉద్దేశించి మత్తుపదార్థాల నిర్మూలనే లక్ష్యంగా 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో టౌన్ ఎస్సై హజరత్తయ్య తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు.

\EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu sDist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, El: janamnews19@gmail.com